


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల


శుక్రవారం 22 ఆగస్టు 2025 15 పేజీలు


# కరెంట్ పోల్‌లకు కేబుల్ వైర్లు..


- మరమ్మతులకు ఇబ్బంది పడుతున్న లైన్‌మెన్‌లు..
- కొన్నిచోట్ల ప్రమాదకరంగా ఉన్న కేబుల్ వైర్లు..
- కేబుల్లను తొలగించాలని విద్యుత్ శాఖ హెచ్చరికలు జారీ

సూర్య మెట్‌పల్లి

మెట్‌పల్లి డివిజన్ పరిధిలో నిబంధనలకు విరు ద్ధంగా కొన్ని ప్రైవేట్ సంస్థలు విద్యుత్ శాఖ స్తంభాలను తమ సొంతానికి వాడుకుం టున్నాయి. వాడవాడలా విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి విద్యుత్ స్తంభా లను ఏర్పాటు చేస్తుండగా.. కొన్ని ప్రైవేటు ఇంట ర్నెట్, కేబుల్ టీవీ సంస్థలు ఇష్టారాజ్యంగా కేబుళ్లను



స్తంభాల ద్వారా అనుసంధా నిస్తున్నాయి. ఫలితంగా విద్యుత్ స్తంభాల వద్ద ఏదైనా సమస్య ఎదురైతే ట్రాన్స్ కో సిబ్బంది మరమ్మతులు చేయలేకపోతున్నారు. డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలోని ఆయా వార్డులలో కేబుల్ వైర్లు తెగిపోయి రోడ్డుపై పడి రోజుల తరబడి ఉండడంతో ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్న సందర్భాలు ఉన్నాయి. మరికొన్నిచోట్ల విద్యుత్ స్తంభాల నుండి తీసిన కేబుల్ వైర్లు చేతికి అందేలా వేలాడుతున్నాయి. అనుమతులు లేకుండా కేబుళ్లు ఏర్పాటు చేస్తే సదరు వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్న నిబంధన ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం లేదనే ఆరోపణలున్నాయి. డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన త్రీ ఫేస్, టూఫేస్, చివరికి హైటెన్షన్ స్తంభాలను కూడా ప్రైవేటు సంస్థల యాజమాన్యం అనధికారికంగా వాడుకుంటోంది. కాగా, కేబుళ్ల కారణంగా కొన్ని ప్రాంతాల్లో స్తంభాలు నేలకొరుగుతున్నాయి. పలు చోట్ల ప్రమాదాలు జరుగుతుండటంతో ఇటీవల ట్రాన్స్ కో ఎండీ అనధికరికంగా విద్యుత్ స్తంభాలకు కట్టిన కేబుళ్లను తొలగించాలని హెచ్చరికలు జారీ చేశారు.అయినప్పటికీ ప్రైవేటు సంస్థలు మాత్రం పట్టించుకోవటం లేదు. దాంతో ఒకరిని చూసి మరొకరు ఇష్టారాజ్యంగా స్తంభాలను కేబుళ్ల కొరకు వాడుకుంటున్నారు. (మిగతా 2లో)



## కేటీఆర్ భాష "థర్డ్ క్లాస్" స్థాయికి దిగజారింది

- రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఈనెల 24వ తేదీన చొప్పదండి నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర



సూర్య కరీంనగర్ ప్రతినిధి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భాష "థర్డ్ క్లాస్" స్థాయికి దిగజారిందని రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి తెలుగు బిడ్డ, రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం గర్వకారణమని తెలిపారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎరువుల విషయంలో తెలంగాణకు కేంద్రం వివక్ష చూపుతోందని, యూరియా పూర్తిగా కేంద్ర ఆధీనంలో ఉందని, రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం దారుణమని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల పంపిణీ, 60 వేల ఉద్యోగాలు, గురుకుల మెస్ చార్జీలు పెంపు వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు.రైతులను భయబ్రాంతులకు గురి చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లు కలసి తప్పుడు వాతా వరణం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే, సరఫరా సమన్వయం రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం రెండో టీఎంసీ, యూనివర్సిటీ బలోపేతం, లా-ఇంజనీరింగ్ కాలేజీలు (మిగతా 2లో)

## రాహుల్ గాంధీయే భవిష్యత్ దేశ ప్రధాని

కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

- తెలంగాణకు యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వివక్ష
- కాంగ్రెస్ జిల్లా సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి

సూర్య, రాజన్న సిరిసిల్ల. 2లో



## ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత

స్విమ్మర్లను అభినందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి

(వివరాలు 2లో)






# కరెంట్ పోల్‌లకు కేబుల్ వైర్లు..

(మొదటి పేజి తరువాయి)

**లైన్ మెన్‌లకు ఇబ్బందిగా మారిన కేబుళ్లు..**
కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు లైన్ మెన్ లు తనిఖీ చేసి మరమ్మతులు చేయడం సహజం. కాగా, ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన కేబుళ్లతో వారు స్తంభాలు ఎక్కాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి. తరచూ విద్యుత్ తీగల్లో స్పార్క్ వచ్చి తీగలు కాలి కేబుళ్లపై పడి మంటలు చెలరేగిన సందర్భాలూ ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్ శాఖ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. స్తంభాలకు కుప్పలు తెప్పలుగా కడుతున్న కేబుల్ వైర్లతో నష్టం వాటిల్లుతునప్పటికీ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం:**

**దురిశెట్టి మనోహర్. ఏడిఈ.**

కేబుల్ వైర్ల ఏర్పాటుకు విద్యుత్ స్థంభాలను వినియోగించడం సరికాదు. వాటిని తొలగించటానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం. కేబుల్ ల కారణంగా లైన్ మన్ లు మరమ్మతులు చేయడం కష్టంగా మారింది. కేబుళ్లు ఏర్పాటు చేసిన వారికి నోటీసులు జారీ చేశాం. కేబుల్ సంస్థల ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వైర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఇదివరకే పోలీస్ శాఖ వారికి విజ్ఞప్తి చేశాం. రెండు రోజులలో టీవీ కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లు కేబుల్ వైర్లను తొలగించని పక్షంలో వాటిని తొలగించటానికి కట్టుదిట్టమైన చర్యలు చేపడుతాం.



# రాహుల్ గాంధీయే భవిష్యత్ దేశ ప్రధాని

## -కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

సూర్య రాజన్న సిరిసిల్ల.
ఎంతమంది ఏకమైనా రానున్న రోజుల్లో దేశ ప్రధాని అయ్యేది రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశానికి అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ తర్వాత మోదీ దేశ ప్రధానిగా ఉంటాడా ఊడుతాడో ఎవరికీ తెలియదని వ్యాఖ్యానించారు.మోదీ తెలంగాణను ఓట్ల చోరీకి రోల్ మోడల్ గా ఎంచుకున్నారని ,జన గణన, కులగణన జరిగితే మోదీ పీఠాలు కదులుతాయని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలవుతుంటే కొందరికి కళ్ళు మండుతున్నాయని అన్నారు. తెలంగాణలో ప్రతి ప్రాజెక్టును కట్టింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.గత పదేళ్లలో బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు.రాజ్యాంగం కంటే ఎన్నికల కమిషన్ ఎక్కువ కాదని, అంబేద్కర్ అందరికీ సమాన హక్కులు కల్పించారని దయాకర్ గుర్తుచేశారు.తెలంగాణలో ఓట్ల చోరీ జరగకపోయి ఉంటే



కాంగ్రెస్ పార్టీకి 90 సీట్లు వచ్చేవని, మహారాష్ట్రలో 5 నెలల కాలంలో కోటి ఓట్లు ఎలా పెరిగాయని, ఓట్ల దొంగలంతా బీజేపీకి మద్దతు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు.


**-యూరియా సరఫరాలో తెలంగా పై వివక్ష**
రైతులకు యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని, ఈ విషయంలో కేటీఆర్ కేంద్రంపై పోరాడటం లేదని అద్దంకి దయాకర్ విమర్శించారు. యూరియా విషయంలో కేంద్రంతో యుద్ధం చేయకుండా కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని దయాకర్ పేర్కొన్నారు. కేటీఆర్, కేసీఆర్ కొడుకు కాకపోతే సున్నా అని, ప్రజలను అబద్ధాలతో మభ్యపెడుతున్నారని ఆరోపించారు. యూరియా సరఫరా చేసే వారికే ఓటు వేస్తామని కేటీఆర్ అనడం సమంజసం కాదని అన్నారు.8 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన బీజేపీ 8 ఎంపీ సీట్లు ఎలా గెలిచిందని దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ లకు సంబంధం లేకుంటే బీజేపీకి ఎట్లా ఓటు వేస్తారని నిలదీశారు.

**-పార్టీ పదవుల్లో కొత్త నాయకత్వానికి అవకాశం**
కాంగ్రెస్ పార్టీ కొత్త నాయకత్వానికి అవకాశం కల్పిస్తుందని దయాకర్ తెలిపారు. పట్టణ, మండల స్థాయి పార్టీ పదవులన్నీ యువతకే ఇవ్వాలని మీనాక్షి నటరాజన్ చెప్పారని పేర్కొన్నారు.నామినేటెడ్ పదవులు పార్టీ కోసం కష్టపడిన వారికే వస్తాయని, పదవులు చాలా ఉన్నాయని చెప్పారు. 2017 కంటే ముందు ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తూనే, తర్వాత వచ్చిన వారికి కూడా ప్రాధాన్యతను బట్టి పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు.సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులే గెలవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రభుత్వ విప్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత

## - స్విమ్మర్లను అభినందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి
ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులకు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన స్విమ్మర్లు క్వీని విక్టోరియా గంధం, స్టిఫెన్ కుమార్ గంధంలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం అభినందించారు. సచివాలయంలో తనను కలిసిన స్విమ్మర్లకు మంత్రి "అడ్లూరి" అభినందనలు తెలియజేశారు. తల్లి కొడుకులైన ఈ ఇద్దరూ తమ ప్రతిభతో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. ఆసియా గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడం, ఇంగ్లీష్ చానల్‌ను ఈదిన తొలి తెలుగు మహిళగా క్వీని విక్టోరియా చరిత్ర సృష్టించారు. రామసేతును విజయవంతంగా ఈదడం వంటి అరుదైన విజయాలను సొంతం చేసుకున్నారు. తల్లి, తనయులు తమ స్విమ్మింగ్ ప్రతిభతో దేశానికి పేరు



తెచ్చారు.త్వరలో వీరు అమెరికాలోని కాథలినా చానెల్ ను ఈదేందుకు సిద్ధమవుతున్నారు. ఈ యాత్ర కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. త్వరలో ముఖ్యమంత్రికి నివేదించి తగిన ఆర్థిక సాయం, ప్రోత్సాహం అందజేస్తామని అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న వీరిని అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఇచ్చారు.తమను గౌరవించి ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి క్వీని విక్టోరియా గంధం, స్టిఫెన్ కుమార్ గంధం కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ప్రచారంతో ప్రపంచ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు సాధించి పెడతామని స్విమ్మర్లు ధీమా వ్యక్తం చేశారు.

# పద్మానగర్ పార్కు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

## మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

సూర్య కరీంనగర్
పద్మానగర్ పార్కు సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల వినియోగంలోకి తేవాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పద్మానగర్, కట్టరాంపూర్ ప్రాంతాల్లో ఇంజనీరింగ్, సానిటేషన్ అధికారులతో కలిసి పర్యటించి రోడ్లు, డ్రైనేజీలు, పట్టణ ప్రకృతి వనం, మానేరు డ్యాం పరిసరాలను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పార్కు పనులను కాంట్రాక్టర్ ద్వారా పూర్తి చేయాలని, గ్రీనరీ మొక్కలు నాటాలని సూచించారు. మానేరు డ్యాం పరిసరాల్లో చెత్త వేయకుండా పారిశుధ్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని, కట్టరాంపూర్–గౌతమీనగర్ స్మార్ట్ రోడ్డులో ఉన్న అసంపూర్తి డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు యాదగిరి, సంజీవ్ కుమార్, శ్రీనివాస్, లచ్చిరెడ్డి, సానిటేషన్ సూపర్వైజర్ శ్యామ్, వెటర్నరీ అధికారి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ భాష "థర్డ్ క్లాస్" స్థాయికి దిగజారింది

(మొదటి పేజి తరువాయి)

ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, "బీఆర్ఎస్ గత 10 ఏళ్లలో జిల్లాకు ఏమి చేసింది?" అని ప్రశ్నించారు.ఎన్నికల సంఘం కూడా బీజేపీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అన్ని పార్టీలు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు.

**చొప్పదండిలో జనహిత పాదయాత్ర:**
ఈనెల 24వ తేదీన చొప్పదండి నియోజకవర్గంలోని ఉప్పరమల్యాల గ్రామం నుండి కుర్మ్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర నిర్వహించబడనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఉమ్మడి జిల్లా కార్యక్రమంగా ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, పార్టీ అభిమానులకు పిలుపునిచ్చారు.ఈ యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోఆర్డినేషన్ వహిస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా జరిగే పాదయాత్రకు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమన్వయం చేస్తున్నారు.24వ తేదీ సాయంత్రం గంగాధరలో బస చేసిన అనంతరం, 25వ తేదీ ఉదయం పాఠశాలలో శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, మహిళా సంఘాలతో, ఆర్టీసీ బస్సు యజమానులు, ఇందిరా క్యాంటీన్ నిర్వాహకులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ ఇంటరాక్షన్ జరపనున్నారు. అనంతరం జిల్లా ముఖ్య నేతలతో ఇష్టాగోష్టి నిర్వహిస్తారు అని తెలిపారు.

# హెచ్ఐవిపై అవగాహన శిక్షణ కార్యక్రమం

సూర్య కరీంనగర్




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వ ర్యంలో అంగన్వాడి టీచర్లకు హెచ్ఐవిపై ఒకరోజు శిక్షణ కార్యక్ర మం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాప్తి మార్గా లు, నివారణ చర్యలపై అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలకు విస్తృతంగా అవ గాహన కల్పించాలని సూచించారు. పాజిటివ్ వ్యక్తుల పట్ల వివక్ష చూప కూడదని, ఏఆర్టి మందులు వాడడం ద్వారా దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవిం చవచ్చని చెప్పారు.అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధ గర్భిణీ స్త్రీలు తప్ప నిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని, పాజిటివ్ అయినా ఏఆర్టి మందులు వాడితే పుట్టబోయే శిశువుకు హెచ్ఐవి సోకకుండా నివారిం చవచ్చని తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ సన జవేరియా, డెమో రాజగో పాల్, సఖి కన్సల్టెంట్ లక్ష్మి, అడ్వకేట్ హేమంత పటేల్, లీగల్ కౌన్సిలర్ సంధ్యారాణి, డిపిహెచ్ఎన్ఓ విమల, డాప్కో టీం సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

## - గంగాధర ఎస్సై వంశీకృష్ణ

సూర్య గంగాధర



గంగాధర మండలంలోని గ్రామాలలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత , బందోబస్తు కోసం మండపాలను ఆన్లైన్ నమోదు చేసుకోవాలని గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబందించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ , మండపాలకు సంబందించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత , బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు , ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటరు లేదా మొబైలు నందు అప్లై చేసుకోవాలన్నారు. అందుకోరకు పోలీస్ పోర్టల్ సైటు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు .సామాజిక మాద్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని , ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న ,నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని, 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.




నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 22 ఆగస్టు 2025



# గణేష్ ఉత్సవాల సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే - డి.జేలు, అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంలపై నిషేధం**

**- జాతీయ మెగా లోక్ ఆధాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**- నేర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రత చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్.ఐ లు,ఇన్స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. విగ్రహాల ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు.



**- గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రలో డి.జే లకు అనుమతి లేదు**

గణేష్ మండపాల వద్ద,శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జే లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని,నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జే యజమానులతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.అవసరం మేరకు చిన్న స్పీకర్లు పోలీస్ వారి అనుమతితో ఏర్పాటు చేసుకోవాలన్నారు.

**- పెండింగ్ కేసులను పరిష్కరించాలి**

జిల్లాలో పోలీస్ స్టేషన్ల పనితీరును,కేసుల చేదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న కాలంలో దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు ఎస్పి సూచించారు.పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ,కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.డిఎస్పి లు,సి.ఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచు సందర్శిస్తూ నమోదైన కేసుల స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహ నాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవాహరించాలన్నారు.జిల్లాలో గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు.అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట, గుడుంబా, పిడిఎస్ రైస్ వంటి వాటి పై నిఘా ఉంచి కట్టడి చేయాలన్నారు.సెప్టెంబర్ 13న జరిగే జాతీయ మెగా లోక్ ఆధాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని,గుర్తించిన పెండింగ్ కేసులల్లో అన్ని పరిష్కరం అయ్యే విధంగా ప్రతి అధికారి కృషి చేయలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు,ఆర్.ఐలు,ఎస్.ఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వట్టిమల్ల ఆరాధ్య

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్లకి చెందిన ఎస్.ఎ.టి.జి (SA TG) అకాడమీ విద్యార్థి లాకవత్ ఆరాధ్య స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఈనెల 18, 19వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 15 వాలీబాల్ టోర్నీలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. ఈ నెల 25న మహారాష్ట్రలోని పూణేలో ప్రారంభమయ్యే ఈ జాతీయ క్రీడల్లో ఆరాధ్య తెలంగాణ రాష్ట్రం తరపున ఆడనుంది.జాతీయ స్థాయిలో ఎంపికైనా ఆరాధ్యను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమనేని శ్రీకుమార్, డి వై ఎస్ వో రాందాస్, ఎస్ఏటిజి అకాడమీ కోచ్‌లు, గ్రామస్తులు, అభినందించారు.

# జగదాంబ తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**సూర్య గంభీరావుపేట**



తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను గిరిజనులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఏటా శ్రావణమాసంలో గిరిజన తండాలో తొమ్మిది రోజులపాటు తీజ్ ఉత్సవాలు సందడిగా జరుగుతుంటాయి. గంభీరావుపేట మండలం జగదాంబ తండాలో గురువారం తీజ్ ఉత్సవాలను బంజారా లంబాడా మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి తీజీ వేడుకలను చేపట్టారు. మన పండగలు మన సంస్కృతిని కాపాడుకోవాలని పలువురు సూచించారు.



# వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- శ్రీకృష్ణాష్టకం ఆలపించిన విద్యార్థులు - ఆకట్టుకున్న శ్రీకృష్ణ గోపిక వేషధారణలు**

**- అలరించిన గోపికమ్మల నృత్యాలు**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం జోగపూర్ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు అందరు గోపిక శ్రీకృష్ణ వేషధారణలో వచ్చారు.. పలువురు విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమి ఎందుకు జరుపుకోవాలి, ప్రత్యేకత ఏమిటి అనే దాని గురించి పిల్లలు చాలా చక్కగా తెలిపారు. మొదటగా గోపికమ్మలు శ్రీకృష్ణాష్టకం పటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గోపికా శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం గోపికలు ఉట్టిని లాగుతుండగా శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న చిన్ని కృష్ణులు ఉట్టిని కొట్టారు.. కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మాట్లాడుతూపిల్లలకు చిన్నప్పటినుండి ఆధ్యాత్మికత భక్తి భావాన్ని నేర్పించాలని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేయాలి

**- హాజరుకానున్న ప్రభుత్వ విప్, మాజీ ప్రెస్ అకాడమి చైర్మన్**

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ప్రెస్ క్లబ్-మెడికవర్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతున్నట్లు టీయూ డబ్ల్యూజే హెచ్-143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ తెలిపారు.ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఈ మెగా వైద్య శిబిరం వేములవాడ రెండవ బైపాస్ రోడ్డులోని మహాలింగేశ్వర గార్డెన్‌లో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగనుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహమ్మద్ రఫీ కోరారు.ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలకు అధిక ఖర్చు అవుతుందని, ఈ శిబిరం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లాభం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. క్యాంపు విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.




# ఆశిరెడ్డి పల్లెలో వయ్యారిబామ కార్యక్రమం

**సూర్య చందుర్తి**



గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మహాత్మ జ్యోతిభ పూలే మహిళా వ్యవసాయ కళాశాల, కరీంనగర్ విద్యార్థినులు సరిత, వసంత, అశ్విత, మృణాళిని, హేమలత, శ్రీలక్ష్మి పార్థినియం నిర్మూలన వార్షికోత్సవాలు ఆశీరెడ్డిపల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వయ్యారి భామ వలన మానవులకు, జంతువులకు, కలిగే ఆరోగ్య సమస్యల గురించి పంటలకు కలిగే నష్టాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. దానితో పాటుగా గ్రామస్థులని ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసి ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్**

**- చందుర్తి మండల కేంద్రంలో ప్రధాన కార్యదర్శి నియమాకంపై సంబరాలు**

**సూర్య చందుర్తి**

బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా అని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇవ్వడం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, వేములవాడ బిజెపి ఇన్చార్జ్ వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ,సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ గారికి ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు బిజెపి నాయకులు, గచ్చుబావి చౌరస్తా వద్దా టపాసులు పేల్చారు. ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఫోన్ చెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, బిజెపి నాయకులు జీవన్, మహేందర్ రెడ్డి, జలంధర్, శ్రీహరి, తిరుపతి, చింతకుంట శ్రీనివాస్, పెరుక రంజిత్,రమేష్, సురేష్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీసి పండుగ వేడుకలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం సీతారాం నాయక్ తాండ గ్రామంలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ తొమ్మిది రోజులు లంబాడా యువతులు తీజ్ బుట్టలను కూడళ్ల వద్ద పెట్టి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఎంసి డైరెక్టర్ సంతోష్ నాయక్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య మహిపాల్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు గజం,నాయకులు శంకర్,సవాయి,మంగు జున్ను పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 22 ఆగస్టు 2025




# పారదర్శకంగా డబల్ ఇండ్ల బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

### - జగిత్యాలకు 203 కోట్లతో ఆసుపత్రి మంజూరు - ముఖ్యమంత్రితో కలిసి అభివృద్ధికి కృషి చేస్తా - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

అర్హులు అందరికీ పారదర్శకంగా డబల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయటం జరిగిందని, ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధిలో భాగస్వామిని అవుతున్నానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖాన, అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం తొమ్మిది లక్షలతో వీధి దీపాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంగన్వాడి పిల్లలకు బాలామృతం పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులు అందరికీ డబల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేస్తామని, ఇప్పటివరకు పంపిణీ చేసినవి ఎటువంటి ఇబ్బందులు లేకుం





డా.పారదర్శకంగా డబల్ ఇండ్ల బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి తో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తున్నానని, ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని, 140 కోట్ల తో జగిత్యాల లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.డబల్ బెడ్ రూం కాలనికి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని, రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేసి జగిత్యాలను సమిష్టి కృషితో అభివృద్ధి సాధించుకుందామని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు.రాష్ట్రంలోనే అత్యధిక డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరగగా, అత్యధిక పల్లె దవాఖానలు, ఇందిరమ్మ ఇండ్లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు ఆయాయని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో మంజూరు చేసి మధ్యలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇండ్ల కు నిధులు మంజూరుకు కృషి చేస్తానని, దీనికి ఎవరు ప్రయత్నం చేసిన తన సంపూర్ణ మద్దతు ఉంటుంది అని అన్నారు. 203 కోట్లతో జగిత్యాలలో ఆసుపత్రి మంజూరు జరిగిందని, డబల్ బెడ్ రూం ఇండ్ల వద్ద డంపింగ్ యార్డు కు ప్రహరీ నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, 520 ఇండ్ల వద్ద అంగన్వాడి కేంద్రం మంజూరు చేయటం జరిగిందని ఎంఎల్ఏ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్,జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, కమిషనర్ స్పందన, డిఈఓ రాములు నాయక్, హౌసింగ్ పీడీ ప్రసాద్,ఎమ్మార్వో రామ్మోహన్,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ శ్రీనివాస్, డిఈ ఆనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఇసుక రీచ్ రద్దు చేయాలి

- కలెక్టర్‌కు ఎమ్మెల్యే లేఖ
- అడిషనల్ కలెక్టర్‌కు లేఖ అందజేసిన నాయకులు

**సూర్య మెట్‌పల్లి**



మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఏర్పాటుచేసిన ఇసుక రీచ్‌ను రద్దు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు లేఖ రాశారు. ఈ లేఖను గురువారం కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లతకు మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి తో కలిసి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అందజేశారు.ఆత్మకూర్ గ్రామంలో ప్రజా విచారణ,పర్యావరణ అనుమతి లేకుండా ఇసుక రవాణా జరుగుతుందని. ఈ ఇసుక రవాణా వలన ప్రజల జీవన విధానం, భద్రత, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ఇసుక రీచ్‌ను గ్రామస్తులు అందరూ వ్యతిరేకిస్తున్నారని. ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని,జిల్లా యంత్రాంగ చొరవ చూపి చట్టపరమైన ప్రక్రియలు పూర్తయ్యి,పారదర్శక ప్రజా విచారణ జరిగి పర్యావరణ అనుమతులు లభించే వరకు ఇసుక రవాణా నిలిపివేయాలని లేఖలో కోరారు.

# జగిత్యాల గ్రూప్ సెక్రటరీగా సతీష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల గ్రూప్ చర్చ్ కౌన్సిల్ సెక్రటరీగా బి.సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం జగిత్యాల పట్టణంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో 2025-28కు సంబంధించి గ్రూపు చర్చ్ కౌన్సిల్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ఫాస్ట్రేట్ చైర్మన్ జీవరత్నం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సతీష్‌ను శాలువతో సత్కరించి సన్మానించారు.

# వినాయక మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

### - భారీ విగ్రహాల తరలింపులో విద్యుత్ వైర్లను తాకవద్దు - ఏడీఈ మనోహర్

**సూర్య మెట్‌పల్లి**

భారీ వినాయక విగ్రహాల తరలింపులో విద్యుత్ హెచ్టీ లైన్ తాకకుండా అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి ఏడీఈ మనోహర్ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా నిర్వాహకులు వినాయక విగ్రహాలు ఖరీదు చేసి గమ్య స్థానాలకు తరలించే ప్రక్రియలో ప్రస్తుతం నిమగ్నమై ఉన్నారని. ముఖ్యంగా 20 అడుగుల పైగా ఎత్తున్న విగ్రహాల రవాణా కష్టంగా మారిందని. విద్యుత్ లైన్ల క్రాసింగ్ ఉన్న చోట వైర్లను తప్పించడానికి వెదురు బొంగులతో ప్రయత్నం చేయడం వల్ల కొన్నిసార్లు షాక్‌కు గురై మరణించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. అలాంటి సందర్భాల్లో వైర్ల జోలికి వెళ్లకుండా, విద్యుత్ శాఖ స్థానిక సిబ్బందికి సమాచారం అందిస్తే వాహనం దాటే వరకు ఆ ప్రాంత సరఫరా నిలిపి వేసి సహకరిస్తారని పేర్కొన్నారు. గతంలో మే 15న కోరుట్లలో ఇద్దరు, ఆగస్టు 17న రామంతాపూర్ లో 6 గురు, ఆగస్టు 18న కామారెడ్డిలో ఒకరు మృత్యువాతన పడిన విషయం పరిగణనలోకి తీసుకొని జాగ్రత్తలు వహించాలని. అందుకు అన్ని శాఖల అధికారులు,



సిబ్బంది సహకరించడానికి అందుబాటులో ఉన్నారని సహాయం తీసుకోవాలని సూచించారు.

**- విద్యుత్ లైన్ల పై యువకులకు అవగాహన అవసరం**

ముఖ్యముగా విద్యుత్ నెట్వర్క్ మూడు రకాల లైన్లతో కూడుకొని ఉంటుందని 33కేవీ, 11కేవీ, ఎల్టీ లైన్లు. వాటి ఓల్టేజీని బట్టి ప్రమాద తీవ్రత ఆధారపడి ఉంటుందని. అన్నీ ఒకే రకమైన లైన్లు అని భావించి కర్రలతో ఎత్తే ప్రయత్నిస్తే 33కేవీ, 11కేవీ లైన్లలో మాత్రం తీవ్రమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా విగ్రహాల రవాణా చేస్తే అకారణంగా ప్రమాదాల బారిన పడతారని ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు వినాయక చవితి సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో ఎన్ ఎస్ ఎస్ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తు వినాయక చవితి సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు పర్యావరణ హితమైన మట్టి వినాయకులను, పసుపు వినాయకులను, పత్రాలతో వినాయకులను, కూరగాయలతో వినాయకులను అందంగా తీర్చిదిద్దారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్యానికి కారణమయ్యే పిఓపి వినాయకులను కాకుండా, పర్యావరణ హితమైన మట్టి వినాయకులను తయారు చేయడం అభినందనీయమని, ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించిన కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సంగీత, శ్రీలత, సుజాతలను అభినందించారు.వినాయక చవితి రోజు వాడే వివిధ రకాల పత్రుల యొక్క విశిష్టతలను వివరించారు. వినాయకుల తయారీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమోద్ కుమార్, చంద్రయ్య, వాసవి, సాసాల మల్లికార్జున్, రహీం, నీరజ, సునీత, జోష్నా, జమున, వీణ, సత్యం, నరేష్, రామచంద్రం, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఫిషరీస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన గంగపుత్రులు

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌కు పట్టణ గంగపుత్రులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఫిషరీస్ కమిషనర్ కార్యాలయంలో మెట్‌పల్లి మత్స్య కార్మిక సహకార సంఘం సభ్యులు గురువారం మెట్టు సాయికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలని.చేప పిల్లల పంపిణీ సరైన సమయంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు పల్లె శంకర్, కార్యదర్శి ఆర్మూర్ గంగన్న, డైరెక్టర్లు పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన గుడికోట ఆలయ కమిటీ సభ్యులు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ పంచముఖ లింగేశ్వర, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం గుడి కోట రాయికల్ ఆలయ కమిటీ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గుడికోట దేవాలయం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుడికోట ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీధర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి మహేందర్‌రెడ్డి,కోశాధికారి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి అశోక్, ప్రచార కార్యదర్శి బత్తిని నిరంజన్ గౌడ్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడంతో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపొందించాలని అన్నా రు. అంగన్వాడీ సెంటర్ లను పరిశీ లించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ పర్య టనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, డి.టి. గర్రె పల్లి శంకర్, సర్వేయర్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అక్రమంగా మట్టి తీస్తున్న రెండు జెసిబిలు పట్టివేత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని తురకల మద్దికుంట బోర్లగుట్ట నుండి అక్రమంగా తీస్తున్న రెండు జెసిబిలను మైనింగ్ అధికారులు పట్టుకున్నారు. జెసిబిలను పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యల పరిష్కారం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భూ భారతి పోర్టల్‌లో కొన్ని మాడ్యూల్స్‌లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని దరఖాస్తుదారులు కలెక్టరేట్‌కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం తెలిపారు. వాటిలో మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్, భూ విస్తీర్ణ సవరణ. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్,పట్టా పాస్ పుస్తకంలోని పేరు సవరణ,పెండింగ్ మ్యూటేషన్, పెండింగ్ సక్సేషన్,నాలా, కోర్ట్ కేసు పిపిబి,నాల నుండి అగ్రికల్చర్ మార్పుకొనుట వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్‌కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ తెలిపారు.

### ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు రేండ్ల వేణు, లింగంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రక్తదానశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, జిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో 12ఏళ్ళుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటున్నారని తెలిపారు. బిజెపి పార్టీ ఇచ్చే ఆందోళన, నిర్మాణాత్మక కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతూ, నూతన కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనేకమంది యువకులను పార్టీలో చేరేవిధంగా ఆయన కృషి చేస్తున్నరని వివరించారు. భవిశ్యత్తులో అనేక ఉన్నత పదవులను అధిరోహించి దేశంకోసం ధర్మంకోసం పనిచేసే శక్తిని ప్రసాదించాలని కోరారు. రక్తదానంలో 30మంది కార్యకర్తలు రక్తాన్ని దానం చేశారు, అదేవిధంగా జెండాకూడలిలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో నాయకులు బాల్త ప్రశాంత్, గజ్జెల శ్రీనివాస్, భానుప్రకాష్, వేణుగోపాల్, కోతుల సంజీవ్, సొన్నాయిలెంకం రాజ్, అఖిల్, బన్నీ, వంశీ, తిరుపతి, చింటూ, ప్రశాంత్, వేణు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ జి ఎఫ్ పెద్దపల్లి మండల స్థాయి క్రీడాపోటీలు

**- ఎంఈఓ సురందర్ కుమార్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ఈ నెల 25 నుండి 28 వరకు మండలంలోని అప్పన్నపేట పాఠశాలలో ఎస్ జి ఎఫ్ పెద్దపల్లి మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ సురందర్ కుమార్ అన్నారు.పెద్దపల్లి మండల ఎంఆర్‌సిలో ఎస్‌జిఎఫ్ మండల అధ్యక్షులు, ఎంఈఓ సురేందర్ కుమార్ అధ్వర్యములో పిఈటి, పీడీలతో సమావేశం నిర్వహించారు.అండర్-14,17 సంవత్సరాల బాల బాలికలకు ఉదయం 9 నుండి 25న బాలికలు కబడ్డీ, ఖో-ఖో, వాలీవాల్, 26న కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ 28న బాల బాలికలకు అథ్లెటిక్ కాలేజీ గ్రౌండ్ పెద్దపెల్లిలో ఉంటాయని అన్నారు. మండలములలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల చదువుచున్న విద్యార్థులు పాల్గొనవచ్చని,చదువుతోపాటు ఆటలు ఆడి ఆరోగ్యాన్ని పెంపొందించుకొని ఆటలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మండల స్థాయి నుంచి జోనల్ స్థాయికి సెలక్షనై జోనల్ స్థాయిలో మొదటి స్థానం సాధించాలని ఎంఈఓ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శైలజ, పిఈటిల సంఘము జిల్లా అధ్యక్షులు డా.వేల్పుల సురేందర్,శ్రీధర్, మంజు, షఫి, భాస్కర్, కిషోర్, శేఖర్‌లు పాల్గొన్నారు.



### పట్టపగలే ఇంట్లో చోరీ

**- తాళం వేసిన ఇంట్లో సొత్తు అపహరణ**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

పోలీస్ స్టేషన్ పరిధిలోని 8వ కాలనీ టీ2- 592 క్వాటర్‌లో పట్టపగలే దొంగలు పడ్డారు. కాలనీలోని టీ-2 క్వార్టర్స్‌లో నివాసం ఉండే గద్దం పరీష్ గౌడ్ ఓసిపి 3లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో తన కూతురుకు జ్వరం రావడంతో గోదావరిఖని ఆసుపత్రికి తీసుకువెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాడు. అయితే ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పలిగి ఉండడంతో ఆందోళనలకు గురైన కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా పగలగొట్టి చీరలు కింద పడి ఉండడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ ప్రసాదరావు సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ పిలిపించి బీరువా తనిఖీ చేయగా మూడు తులాల బంగారం పోయినట్లు ఇంటి యజమాని పరీష్ గౌడ్ తెలిపారు. టూటౌన్ సీఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలోనే పట్ట పగలు దొంగతనం జరగడం చర్చనీ యాంశంగా మారింది. పోలీస్ స్టేషన్ నుండి కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్‌లోని క్వార్టర్‌లోనే పట్టపగలు దొంగలు చొరబడి సొత్తును దోచుకు పోవడం కాలనీ ప్రజల్లో భయాందోళనెలకొంది.

### ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

**- పెద్దపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నేటి నుండి నిర్వహించే పనుల జాతరపై వివరించారు. గుర్తించాల్సిన పనుల ప్రతిపాదనలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఉద్యమంలా మొక్కలు నాటాలని, నాటిన మొక్కల సంరక్షణ భాధ్యతలు తీసుకోవాలని కోరారు. మహిళా సంఘాల బ్యాంకు లింకేజి రుణాలు, చెల్లింపులపై ఆరా తీశారు. పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఎంపీఓ ఫయాజ్, అటవీ సెక్షన్ అధికారి అమీరుద్దీన్, ఎపిఓ రమేష్ బాబు, ఔఈ రాజయ్య, ఎపిఎం శైలజ శాంతి, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

### అమెరికాలో సింగరేణి అధికారి పి.ఆర్.పి పై నల్ల బ్యాడ్జి తో నిరసన

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆర్జీ-2 డివిజన్ ఎన్విరాన్మెంట్ డీజీఎం సురేష్ బాబు నల్లబ్యాడ్జీతో నిరసన వ్యక్తం చేశారు. సింగరేణిలో పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పి.ఆర్.పి)పై అధికారులు స్థానికంగా నిరసనలు చేస్తుండగా, సెలవులపై అమెరికాకు వెళ్లిన డిజిఎం సురేష్ బాబు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

### కల్వర్టును ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం రాములపల్లిలోని ఎస్సారెస్పీ కల్వర్టును బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంతో ఢీకొని తోట మల్లా రెడ్డి (60) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎలిగేడు ఎస్సై సత్యనారాయణ తెలిపారు ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన మల్లారెడ్డి బుధవారం సాయంత్రం 07:30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై పెద్దపల్లికి వెళుతున్నాడని పేర్కొన్నారు. ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామ వెలుపల ఉన్న ఎస్సారెస్పీ ఉపకాల్వ కల్వర్టుకు ఢీ కొనగా తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుని పెద్ద కొడుకు తోట రిషికేశ్ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

### విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- నశాముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విద్యార్థులు డ్రగ్స్, గం జాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని నశాముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల అన్నారు. గురువారం నంది మేడారం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో మాదకద్రవ్య రహిత సమాజం కోసం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా విద్యా ర్థులు కృషి చేయాలని సూచించారు. అనంతరం వారితో "డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా చేయడానికి విద్యార్థులంతా భాగస్వామ్యం అవుతామని" ప్రతిజ్ఞ చేయించారు. బాలల సంరక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రొటెక్షన్ ఆఫీసర్ నిర్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యుగేందర లక్ష్మి,కళాశాల సిబ్బందితో పాటు, జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో పని చేసే సిబ్బంది కౌన్సిలర్ వెంకటస్వామి,చైల్డ్ లైన్ సిబ్బంది కల్పన తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని రాంనగర్‌లో బోరు స్టాటర్ పూర్తిగా కాలి పోవడంతో గ్రామస్తులు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజును సంప్రదించగా వెంటనే స్పందించి స్టాటర్ బిగించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ రాత్రైనా, పగలైనా ప్రజలకు అవసరం వచ్చినప్పుడు తోడుగా ఉండటం మా బాధ్యత అని, గ్రామ ప్రజలకు సేవ చేయడం మహా పుణ్యం" అని అన్నారు.

# గణేష్ నవరాత్రులను శాంతియుతంగా, భద్రతతో నిర్వహించాలి

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున ఆయన పలు మార్గదర్శకాలను జారీ చేశారు.

**- తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలి**

గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి.గణేష్ ప్రతిమ ఎత్తు, మండపం ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్ (https://policeportal.tspolice.gov.in/index.htm) లో నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు అనుమతులు జారీ చేస్తారు. అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, మరియు పోలీస్ సూచనలను మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి.



**- నిర్వహణ... భద్రతా చర్యలు...**

మండపాలకు విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. ప్రమాదాలు జరగ కుండా నాణ్యత గల వైర్లు వాడాలి. అగ్ని ప్రమాదాలు నివారించడానికి నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి. శబ్ద కాలుష్యం నివారించడానికి కేవలం రెండు స్పీకర్లు మాత్రమే వాడాలి. వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగ కుండా పరిమిత శబ్దంతో పాటలు పెట్టాలి. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ తప్పనిసరిగా ఉండాలి. కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. నిమజ్జనం సమయంలో ప్రతి మండపం నుంచి కనీసం ఐదుగురు బాధ్యత గల సభ్యులు ఉండాలి.

**- నిషేధిత కార్యకలాపాలు**

మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకర నృత్యాలు చేయడం పూర్తిగా నిషేధం. మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రసంగాలు లేదా పాటలు ప్రదర్శించకూడదు. పోలీస్ తనిఖీల కోసం మండపం వద్ద ఒక పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి.

**- అనుమానాస్పద అంశాలపై అప్రమత్తత**

అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి అన్ని మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కమిషనర్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# యూరియా కొరతతో రైతులకు తప్పని తిప్పలు, రైతుల ధర్నా

## - మోసపూరిత మాటలతో నమ్మ పలుకుతున్న కాంగ్రెస్ బీజేపీలు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని కల్లూరు గ్రామంలో రైతులకు యూరియా ఇబ్బందులు తప్పడం లేదు సరైన సమయంలో యూరియా రాకపోవడంతో పంటలు ఎలా పండుతాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియాను నియమిస్తున్నావంటే మేమేస్తున్నా మని మాయమాటలు చెబుతూ రైతులను మోసం చేస్తున్నారు రైతులకు మాత్రం యూరియా అంద డం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం రేపో మా పో వస్తాయంటూ రైతులను నమ్మపలకుతూ రోజులు గడుస్తున్నా యని యూరియా మొత్తం రావటం లేదని రైతు లు వాపోతున్నారు, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అబద్ధపు మాటలు మాని రైతుల



మేలుకొరకొవాలి కాని నష్టం వాటి లేల నిర్లక్ష్యం వహించవద్దని రైతులు యూరియా పైనే ఆధార పడి ఉన్నారని యూరియా అందే విధంగా చర్య లు తీసుకోవాలని మోసపూరితపు మాటలు ఎంతవరకు సమంజసమని రైతులు కాంగ్రెస్ బిజెపి లను నిరదీశారు. రేపో వస్తుంది మాపో వస్తుందని మాయమాటలతో కలం విడదీస్తు న్నారని మాజీ సర్పంచ్ అంజయ్య అన్నారు. మాట తప్పా ఎవరు యూరియా ఇవ్వడం లేదని కల్లూరు మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వనతడుపుల అంజయ్య అన్నారు. మండలంలోని కల్లూరు గ్రామంలో ఈరోజు ఉదయం రైతులందరికీ కలిసి స్థానిక గ్రామపంచాయతీ వద్ద ఉన్నటువంటి రోడ్డుపైన ధర్నా నిర్వహించడం జరిగింది. ఇప్పటికైనా రైతుల బాధల్ని అర్థం చేసుకొని తొందరగా యూరియాను అందించవలసిందిగా డిమాండ్ చేశారు. వారి పైరుకు సకాలంలో యూరియా అందనట్లయితే పైరు ఎదుగుదల ఉండకుండా మిగిలిపోయి పంట రావడం కూడా ఉండదని. అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు సిహెచ్ జగన్ రావు, భూమా గౌడ్, సోమిశెట్టి, నడిపి మల్లయ్య, పెద్ద మల్లయ్య, గుర్రాల నరస య్య, బల్లాని వెంకటి, నాగనూరి నారాయణ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలి

**- రైతులకు సాగునీరు అందించకపోతే, రైతుల పక్షాన ఉద్యమిస్తాం**

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల ద్వారా కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేస్తే ఎల్లంపల్లి ప్రాజెక్టు పరధిలోని 1.50లక్షల ఎకరాలకు సాగు నీరు అంది యవచ్చని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ ను గురువారం స్థానిక బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలసి సందర్శించిన అనంతరం అయన మాట్లాడుతూ, లక్షలాది క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్న నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు పంప్‌ల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా నీటిని,ఎందుకు విడుదల చేస్తలేరో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సుంకె సూటిగా ప్రశ్నించారు.రెండు పంపులు ఆన్ చేస్తే రిజర్వాయర్ మూడు నాలుగు రోజుల్లోనే నింపుకోవచ్చు అని, తద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా, నారాయణ పూర్ రిజర్వాయర్ ఈ ప్రాజెక్టుకు కీలకంగా ఉందని, దీని ద్వారా కరీంన గర్ జిల్లా పరిధిలోని గంగాధర, చొప్పదండి, రామడుగు, జగిత్యాల జిల్లా పరిధిలోని కొడిమ్యాల, మల్యాల, మేడిపల్లి, కథలాపూర్, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ, బోయినపల్లి తదితర మండలాల పరిధిలోని వేలాది ఎకరాలకు నీళ్లు అందియ వచ్చాన్నారు. వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## చొప్పదండిలో నేటినుండి “పనులజాతర”

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా అభివృద్ధి ప్రారంభోత్సవాలు**

**సూర్య రామడుగు**



రాష్ట్ర ప్రభుత్వం రైతుల పొలాల రహ దారుల కోసం బృహత్తరమైన పథకాన్ని తీసుకువచ్చింది. కాగా చొప్పదండి నియోజకవర్గంలో నేటి నుండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.పనుల జాతర 2025 – అభివృద్ధి పనులు శుక్రవారం రామ డుగు మండలం దేశరాజుపల్లి, ఔదారిపల్లి, గంగాధర, గర్షకూర్తి, బోయిన పల్లి మండల కేంద్రంతో పాటు స్తంభంపల్లి, కొడిమ్యాల మండలంచెప్యాల, అప్పారావుపేట,మల్యాల మండలం గొర్రెగుండం, రాంపూర్, నూకపల్లి గ్రామాలలో పొలాల వద్దకు పనుల జాతర అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి.

## మట్టి వినాయకులను పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం

**- కట్టెకోల లక్ష్మణ్ న్యాయవాది బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు**

**సూర్య కొత్తపల్లి**



మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని బి.ఆర్.ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలి అంటే మట్టి వినాయకులతోని సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నీటితో కళకళలాడుతున్న శ్రీ రాజరాజేశ్వర జలాశయం

**- ఇన్ఫ్లో 18,380 క్యూసెక్కులు - అవుట్ ఫ్లో 3310 క్యూసెక్కులు**

**సూర్య బోయినపల్లి**



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాలు నిండుకుండల మారి గేట్లు ఎత్తడం తో బోయినపల్లి మండలం మాను వాడ వద్ద ఉన్న శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా నీరు వచ్చి చేరుతుంది.దీంతో జలాశయంలో 16.63 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం శ్రీ రాజ రాజేశ్వర జలాశయానికి 18,38 క్యూసెక్కుల భారీ వరద నీరు వచ్చి చేరుతుంది.పైన కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ ప్రాజెక్టు, ఎల్లం పల్లి ప్రాజెక్టు, లు నిండుకోవడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయగా ఎస్సారెస్పీ నుండి వరద కాలువ ద్వారా శ్రీ రాజరాజేశ్వరి జలా శయానికి 14000 క్యూసెక్కుల నీరు,గాయత్రి పంప్ హౌస్ నుండి 3150 క్యూసెక్కులు, మూల వాగు నుండి 1230 క్యూసెక్కుల నీరు వచ్చచేరు తుండడంతో జలాశయం కళకళలాడుతుంది.కాగా శ్రీ రాజ రాజేశ్వరి జలాశయం నుండి 3310 క్యూసెక్కుల నీటిని వదులుతుండగా ఇందులో అన్నపూర్ణ జలాశయానికి 3200 క్యూసెక్కుల నీరు తరలిస్తుండగా, మిషన్ భగీరథ, ఇతర అవసరాలకు 110 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయం సామర్థ్యం 27.55 టీఎంసీలు కగా ప్రస్తుతం 16.63 టీఎం సీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంట ర్మీడియట్ కార్యదర్శి ఆదేశాల మేరకు గురువారం రోజున హెల్ప్ కార్య క్రమంలో భాగంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థుల చేత నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. వేణు మాట్లాడు తూ విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు ముందుండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ డాక్టర్ పి.తిరుపతి, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవా కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిడిఓ బద్రి శైలజ రాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఉప్పర్ల కేసారం గ్రామంలోని ప్రాథ మిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రం ను సద్వినియోగం చేసుకోవా లని ఎంపిడివో బద్రి శైలజ రాణి అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రంను ఎంపిడిఓ బద్రి శైలజ రాణి ప్రారంభించారు. మొబైల్ నెంబర్, అడ్రస్ అప్డేషన్ కానీ, ఇతరత్ర సేవలు అందుబాటులో ఉన్నాయని, ఓటర్ కార్డు, నివాస ధృవీకరణ పత్రాలను తీసుకుని రావాలని తెలిపారు.

# పోలీసు పహారాలో... మేడిపల్లి భూసేకరణ నోటీసులు గోడలకు



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ రైతులు మేడిపల్లి(రామగిరిఖిల్లా) భూసేకరణ నోటీసులు తీసుకోవడానికి నిరాకరించారు. గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పి.సుమన్ ఆదేశాలతో రామగిరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.మహేష్ పోలీసుల సహకారంతో నోటీసులు రైతుల ఇంటి గోడలకు అంటించారు.

**పివీరావు,**
**సూర్య, సెంటినరీ కాలనీ**

## భూమి మార్ట్ గేజ్ అయినా
# రైతు ఖాతాలో జమకాని నగదు

**- కేడీసీసీ బ్యాంకు సీ.ఈ.వో. లంచం డిమాండ్**

**- పత్రిక సమావేశంలో మానకొండూరు సింగిల్ విండో డైరెక్టర్ల ఆరోపణ**



**సూర్య-మానకొండూర్**

రైతులకు పెట్టుబడి ఇతర అవసరాలు సమకూర్చుకునేందుకు ఏర్పాటైన వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధికారుల తీరుతో దారి తప్పుతుందని మానకొండూరు సింగిల్ విండో డైరెక్టర్ సుధగోని తిరుపతి గౌడ్ విమర్శించారు. గురువారం మానకొండూరులోని సింగిల్ విండో సమావేశ మందిరంలో ఆయన డైరెక్టర్లతో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం చెంజర్ల గ్రామం గ్రామానికి చెందిన సుధ గోని లింగయ్య అనే రైతుకు చెందిన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని కరీంనగర్ జిల్లా సహకార కేంద్రం బ్యాంకు మానకొండూరు శాఖ పేరున జులై 22న మార్ట్ గేజీ చేసి 20 లక్షల రూపాయల అప్పు తీసుకునేందుకు ప్రాసెస్ పూర్తి చేశాడు. అయితే కరీంనగర్ కేడీసీసీ బ్యాంక్ సీఈవో సత్యనారాయణ అమౌంట్ రిలీజ్ చేయడానికి 50 వేల రూపాయల లంచంగా ఇవ్వాలని లింగయ్యను డిమాండ్ చేశారని ఆయన ఆరోపించాడు. పూర్తి ప్రాసెస్ పూర్తయి నెల రోజులు దగ్గరికి వస్తున్న ఇప్పటికి కూడా ఆ వ్యక్తికి లోన్ డబ్బులను అందించలేదన్నారు. సీఈఓ తో ఫోన్లో మాట్లాడి విషయం గురించి అడగగా దురుసుగా మాట్లాడుతున్నాడని మీకు దిక్కున చోట్ల చెప్పుకోమని మీకు నేను ఫ్రీగా సేవలు ఇవ్వాలా అంటూ డబ్బులు ఇవ్వనిదే లోను మంజూరు చేయమని తెగేసి చెప్పాడని వారు తెలిపారు. సీఈఓ సత్యనారాయణ పదవి కాలం ముగిసిన వేరే వారికి అవకాశం ఇవ్వకుండా ఎందుకు తనని కొనసాగిస్తున్నారో అర్థం కావట్లేదన్నారు. దీంతో అర్హులకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఈ విషయంలో కలగజేసుకొని సదరు సీఈఓ పై చట్టపరమైన చర్యలు తీసుకొని లింగయ్య కు లోన్ మంజూరు చేసి న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు. సీఈఓ సత్యనారాయణ లాంటి ఉద్యోగుల వల్ల పరపతి సంఘాలకు చెడ్డపేరు వస్తుందని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈ పత్రిక సమావేశంలో మానకొండూరు సింగిల్ విండో డైరెక్టర్లు మాడ తిరుపతి రెడ్డి, రొడ్డ మహేందర్, మీసా సత్యనారాయణ, కొమ్ముల కరుణాకర్ రెడ్డి, ఎడ్ల అనంత రెడ్డి తదితరులు ఉన్నారు.

# బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్, పేరుతో సైబర్ మోసం

**- ముగ్గురి అరెస్టు - సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి**

**- ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసానికి గురై ఖాతా నుంచి 53 లక్షల రూపాయలు పోగొట్టుకున్న ఒక వ్యక్తి 21 లక్షలు పోగొట్టుకున్న జగిత్యాల, కోరుట్లకు చెందిన బాధితులు ఇద్దరు చేసిన ఫిర్యాదుతో జిల్లా పోలీసులు స్పందించారు. నేరాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి నిందితులను కర్ణాటక రాష్ట్రంలో అరెస్టు చేశారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డి.ఎస్.పి వెంకటరమణ నేతృత్వంలోని స్పెషల్ టీమ్ కోరుట్ల సీ.ఐ సురేష్, బుగ్గారం ఎస్సై సతీష్, సైబర్ క్రైమ్ SIలు కృష్ణ, దినేష్ కుమార్, సిబ్బంది స్పెషల్ ఆపరేషన్ లో పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి లోతైన విచారణ మొదలు పెట్టారు. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్ బిజి నెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరు తో సైబర్ మోసానికి పాల్పడిన నిందితులకు చెందిన బ్యాంక్ ఖాతాలను గుర్తించడం జరిగింది. ఈ



యొక్క నింది తులు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూర్ లో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి పక్క ప్రణాళికతో అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఒక్కొక్కరి ఖాతాను పరిశీలించి స్టాక్ మార్కెట్ బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న మోసలను తెలుసుకోవడం జరిగింది. ఈ ముగ్గురు నిందితులు కలకత్తాలో ఓ ముఠా ద్వారా ట్రాన్సాక్షన్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన నాగేంద్ర ప్రసాద్, యోగేష్ కదం, సునీల్ సులువమైన మార్గాలను ద్వారా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తమ సహచరుడు అన్వర్ సూచనలతో కలకత్తాలో గ్యాంగ్ సభ్యులతో కలిసి బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో ప్రజలను మోసగించడం ద్వారా వచ్చిన డబులను ఇతర ఖాతాలకు బదిలీచేసినట్లు విచారణలో తేలడం జరిగింది. వీరిపై దేశవ్యాప్తంగా NCRP పోర్టల్ నందు 93 కేసులు నమోదుకావడం జరిగింది. నిందితుల వద్ద నుండి మొబైల్ ఫోన్, బ్యాంక్ అకౌంట్ బుక్స్, చెక్ బుక్, మరో కొంతమంది వ్యక్తులతో కలిసి ఇతరుల పేర్ల పైన, వీరి పేర్ల పైన బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి అట్టి బ్యాంక్ ఖాతాలను సైబర్ నెరగాళ్లకు అమ్ముతూ తద్వారా వచ్చిన డబ్బులను జల్సాలకు ఉపయోగించుకునేవారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలి

**సూర్య గన్నేరువరం**



గణపతి నవరాత్రులు సందర్భంగా మండలంలోని గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు తప్పనిసరిగా తమ వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని గన్నేరువరం పోలీసు శాఖ సూచించింది. పోలీసులు రూపొందించిన వెబ్‌సైట "https://policeportal.tspolice.gov.in/index.htmలో వినాయక మండప వివరాలు, మండప ప్రదేశం, ప్రదేశం యజమాని వివరాలు, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, వినాయక చవితి ప్రారంభ తేదీ, నిమజ్జన తేదీ, సమయం, ప్రయాణించే దారి, నిమజ్జన ప్రదేశం వంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి. అదేవిధంగా మండప నిర్వాహకులు, కమిటీ సభ్యులు, వాలంటీర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామా, విగ్రహాన్ని తరలించే వాహన డ్రైవర్, యజమాని వివరాలు కూడా పొందుపరచాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతా ల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు కూడా ఇదే విధంగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేయలేని వారు నేరుగా గన్నేరువరం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. భద్రత, బందోబస్తు దృష్ట్యా ఈ ఆన్లైన్ నమోదు తప్పనిసరి అని ఎస్ఐ గన్నేరువరం తెలిపారు.

## పాములతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పటణంలోని మోడల్ చెరువు, గుండ్ల చెరువుల చుట్టూ పెరిగిపోయిన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు, పొదలలో ఉన్న పాము లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి నుంచి ప్రజలను రక్షించాలని ప్రజా సంఘాల నాయకుడు, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఎండి. ఖాలిద్ హుస్సేన్ అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే.సమ్మయ్యకు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ చెరువు, గుండ్ల చెరువు పరిసర ప్రాంతాల్లో పెరిగిన భారి పొదల వల్ల పాములు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు పెను ప్రమాదంగా మారాయన్నారు. పొదల్లో పాములు ఎక్కువగా సంచరిస్తుండటంతో అవి సమీపంలోని ఇళ్లలోకి చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, ఇప్పటికే పలు పాముకాటు ఘటనలు చోటు చేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే చెరువుల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, పొదలను తొలగించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోటుబుక్స్ పంపిణి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ 65 డివిజన్ (న్యూ) చెందిన వాసాల అఖిల్ (SV హ్యాండ్లూమ్స్) లక్ష్మినగర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు నోటుబుక్స్ పెన్నుల, పెన్సిల్ కిట్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసాల అఖిల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే విద్యార్థులుకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ వారి చదువుకు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దేవసాని హరీష్‌కి ప్రేత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇలాంటి కార్యక్రమాన్ని తన ముందుకి తీసుకొచ్చిన అంతర్యామి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థపూకులు అజయ్‌కి, ట్రస్ట్ సభ్యులకు ప్రేత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నలుమాస్ హరికృష్ణ, గరిపెల్లి సతీష్, పోకల రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితికి ముందస్తు అనుమతి తప్పనిసరి

**- ఎస్ఐ ఆవుల తిరుపతి**

**సూర్య, వీణవంక**



వినాయక చవితి పండుగకు ముందస్తు అనుమతి తీసుకోవాలని వీణవంక మండల ఎస్ఐ ఆవుల తిరుపతి సూచించారు. నవరాత్రి వేడుకల నిర్వాహకులు కమిటి ఏర్పాటు చేసి, మార్గదర్శకాలు, జాగ్రత్తలు పాటించాలని, రాత్రి 10 తర్వాత కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వినాయకుడి నిమజ్జనోత్సవాల్లో భాగంగా మండపాల వద్ద, ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దని, చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకుపోరాదని, నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిర్వాహకులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు వారు తీసుకొచ్చిన అప్లికేషన్ కేవలం భద్రత పరమైన అంశానికి మాత్రమే సంబంధించిందని, వాటి నిర్వహణ కొరకై పోలీస్ వారు రూపొందించిన అప్లికేషన్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

## పలువురిని బైండ్ ఓవర్ చేసిన రూరల్ పోలీసులు

**సూర్య కరీంనగర్**

ఇసుక అక్రమ రవాణా కేసులో పట్టుబడిన గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి ఆంజనేయులు, కొత్తూరి తిరుపతి, దాసరి సంపత్‌లను పోలీసులు తహసీల్దార్ సమక్షంలో బైండ్ ఓవర్ చేశారు. అదే విధంగా బొమ్మకల్ గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పదామి రమేష్, శీలం యేసు, పుడమి నాగరాజులను కూడా అదుపులోకి తీసుకొని బైండ్ ఓవర్ చేసినట్లు ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## మై భారత్ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌షిప్ స్కీమ్స్ వర్క్‌షాప్


**సూర్య కరీంనగర్**



మేరా యువభారత్ (మై భారత్) కరీంనగర్, యువజన సర్వీసులు మరియు క్రీడామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌షిప్ స్కీమ్స్‌పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. వెంకట్ రాంబాబు ప్రారంభించి మై భారత్ కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం ఆంజనేయులు బ్యాంకులోన్లు, ఎం.రామకృష్ణ (పరిశ్రమల శాఖ) వ్యాపార స్థాపన, పి. దేవేందర్ (ఈడీసీ) ఉత్పత్తుల మార్కెటింగ్, ఏ. సంతోష్ కుమార్ (ఎంసిఆర్ హెచ్‌ఆర్డి) టైమ్ మేనేజ్‌మెంట్, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్. అరవింద్, కోఆర్డినేటర్ బసవపత్రి రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.

## ఏసీపీ విజయ్‌కుమార్‌కు సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ రూరల్ ఏసీపీగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ని గురువారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లేయీఖ్ ఖాద్రీ, నేహాల్ అహ్మద్, రాజకుమార్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**- సెప్టెంబర్ 6న వేములవాడలో నిమర్జనం వైభవంగా జరిగేలా ఏర్పాట్లు**

**- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ టెంపుల్ గెస్ట్ హౌస్ సమావేశం మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమర్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితేతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, వీటికి తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ఏడాది పోలీస్ శాఖ ద్వారా సుమారు 300, రిజిస్ట్రేషన్ చేసుకుని, 100 రిజిస్ట్రేషన్ లేకుండా మొత్తం 400 విగ్రహాలు నిమర్జనం చేసినట్లు, ఈ సారి విగ్రహాలు మరింత పెరగ వచ్చునని తెలిపారు. నిమజ్జన సమయంలో ఇబ్బందులు రాకుండా అవసరమైన పెద్ద క్రేన్లు ముందుగానే ఏర్పాటు చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ ఆదేశించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ గుడి చెరువులో నిమర్జనం భక్తి భావంతో బ్రహ్మాండంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అదనపు ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. నిమజ్జనంకు గణేష్ వాహనాలు వచ్చే రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల, నిమజ్జనం సందర్భంగా సందర్భంగా డీజే, క్రాకర్స్ కు అనుమతి ఇవ్వవద్దని అన్నారు. నిమర్జనం వద్ద లైటింగ్ త్రాగునీటి సరఫరా, బ్యారికేడ్ల వంటి



ఏర్పాట్లు చేయాలని అన్నారు.నిమర్జన పాయింట్ వద్ద అవసరమైన మేర గజ ఈత గాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతి పాయింట్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, నిమర్జనాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ గణేష్ మండపాలలోని విగ్రహాలకు జి.పి.ఎస్,జియో ట్యాగింగ్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు.గణేష్ నిమర్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమర్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమర్జనం రూట్ లో అవసరమైన రోడ్ల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గణేష్ నిమర్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మెడికల్ క్యాంపు, సాంస్కృతిక కార్యక్రమాలు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. నిమర్జనం జరిగే రోజు లిక్కర్ షాప్, బెల్టు షాపులు మూసి వేయాలని అన్నారు. వినాయక నిమర్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గణేష్ విగ్రహానికి టోకెన్ అందించి, నిమర్జన సమయంలో వాటి మూవ్మెంట్ మానిటరింగ్ చేయాలని అన్నారు. నిమర్జన పాయింట్ల వద్ద ఉన్న చెత్త, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ. నిమర్జనం సందర్భంగా ప్రతి గణపతి విగ్రహం మండపం నుంచి నిమర్జన పాయింట్కు తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమర్జనం సందర్భంగా ఎక్కడా కూడా వైన్స్ అమ్మడానికి వీలు లేదని, బెల్ట్ షాపుల పట్ల కూడా ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వినాయక నిమర్జనం సజావుగా జరిగేలా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలిపారు. పెద్ద విగ్రహాల తరలింపు రూట్ లను ముందుగా పరిశీలించి, అక్కడ ఎటువంటి కేబుల్ వైర్ ఇంటర్నెట్ వైర్స్ విద్యుత్ తీగలు అడ్డు రాకుండా చర్యలు చేపట్టాలని ఎస్పి సంబంధిత అధికారులకు సూచించారు.నిమర్జనం పాయింట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కంట్రోల్ నుండి నిరంతర మానిటరింగ్ ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు పాటించాలని, నిమర్జనం త్వరగా జరిగేలా చూడాలని అన్నారు.

**- అనంతరం ఫీల్డ్ విజిట్ చేసి నిమర్జన పాయింట్లను పరిశీలించారు**

అనంతరం క్షేత్రస్థాయిలో గుడి చెరువు పరిసరాలను పరిశీలించి అధికారులకు ఏర్పాట్ల పై తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో రాధాబాయి జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య జిల్లా ఫైర్ సర్వీసెస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆర్ అండ్ బి, సెస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "బాల భరోసా" సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**- ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

బాల భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, తద్వారా ప్రత్యేక అవసరాలున్న వారిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమంపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరాల లోపు





గల సుమారు 42 వేల మంది పిల్లల సర్వేను అంగన్వాడీ టీచర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది చేపట్టారని తెలిపారు. 42 అంశాలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి చేశారని, అయితే ఈ సర్వేను మరొకసారి సరి చూడాలని తెలిపారు. సర్వే సరిగ్గా చేయకపోతే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించలేక పోతామని, తద్వారా వారికి ప్రభుత్వం అందించే వివిధ సేవలకు దూరమవుతారని అన్నారు. ప్రభుత్వం నుంచి బాల భరోసా కార్యక్రమానికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలు వచ్చాక ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే సిబ్బంది టీం వారీగా సర్వేను పునః పరిశీలించాలని అన్నారు. భవిత కేంద్రాల్లోని ఐఈఆర్పీలు సైతం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. అతిగా బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎన్ ఆర్ సి సెంటర్ కి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, పిఓ సనా, సిడిపిఓలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి

**- టీజీ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్**

**సూర్య, కరీంనగర్ టౌన్**

కరీంనగర్ టిజిఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో టీజీ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్ పాల్గొన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్లు ఎప్పటికప్పుడు మార్చాలని, లూజ్ కనెక్షన్లు లేకుండా చూడాలని సూచించారు.ముందుగా బ్యాంకు కాలనీ సబ్స్టేషన్లో డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ కంట్రోల్ పనితీరును, HT సర్వీసుల



మోడెముల ద్వారా ఆటోమేటిక్ మీటర్ రీడింగులను తనిఖీ చేశారు. గణపతి ఉత్సవాల సమయంలో ప్రతిమల తరలింపులో విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బి.అశోక్, SE మేక రమేష్ బాబు, DEలు కే.ఉపేందర్,జంపాల రాజన్,పి.చంద్రమౌళి,ఎం.తిరుపతి, ఎస్.లక్ష్మారెడ్డి, SAO రాజేంద్ర ప్రసాద్, ఏడీలు ఎన్.అంజయ్య, జి.శ్రీనివాస్, లావణ్య, ఏవోలు, ఏఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పాలధారవలె మా "నీటి" పరవళ్లు

**సూర్య, గంభీరావుపేట**

పచ్చని ప్రకృతి మధ్యలో పాలధారలవలె దూకుతున్న మా 'నీరు'... ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు రెండు కళ్ళు చాలవు.ఈ ప్రకృతి అందాలను కన్నులారా వీక్షించాలంటే తనివి తీర ఆస్వాదించాలంటే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరుకు వెళ్లాల్సిందే.

**- ప్రకృతి అందాలకు నెలవు ఎగువ మానేరు**

ప్రకృతి అందాలకు నెలవు నర్మాల ఎగువ మానేరు జలాశయం. జలాశయం జలకళను సంతరించుకుంది. మత్తడి దుంకుతూ జలపాతాన్ని తలపిస్తోంది. పర్యాటకులు ఎగువ మానేరు జలసిరులను ఆస్వాదిస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో పాల్వంచ కూడవెల్లి వాగులు ఉధృతంగా ప్రవహించి జలాశయం నిండి మత్తడి దుంకుతోంది. మత్తడి మీది నుండి పాలధారవలె జలసోయగం కనువిందు చేస్తోంది.

## కలెక్టర్తో ఎమ్మెల్యే భేటీ

**సూర్య, కరీంనగర్**



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో సమావేశమయ్యారు. చొప్పదండి నియోజకవర్గంలో రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని కోరారు. యూరియా పంపిణీ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, అధికారులతో నిరంతరం పర్యవేక్షణ చేయించాలని కోరారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఎరువుల దుకాణాలను తరచుగా సందర్శిస్తూ రైతులకు ఎరువుల లభ్యత సమాచారం ఇవ్వాల్సిందిగా ఆదేశించాలని అన్నారు.

## హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పెద్దకల్వలోని ప్రభుత్వ బీసీ వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



బీసీ హాస్టల్ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్ద కల్వలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యు లర్గా చెక్ చేసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరిలో పనుల జాతర కి రూ.1.27 కోట్ల నిధులు

**- ఎంపిడివో బద్రి శైలజ రాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో పనుల జాతర కి రూ.1.27 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని ఎంపిడివో బద్రి శైలజ రాణి తెలిపారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో శుక్రవారం "పనుల జాతర"కు సంబంధించి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ గ్రామ సభలో ఈజిఎస్, పిఆర్ పనులకు సంబంధించి పూర్తి అయిన వాటికి ప్రారంభోత్సవాలు, మంజూరి తీసుకున్న వాటికి పనులు ప్రారంభోత్సవం జరపడం, వ్యక్తిగత పనులకు సంబంధించి లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల వారీగా మొత్తం 77 పనులకు సంబంధించి రూ.12776016/- విలువ గల పనులకు సంబంధించిన "పనుల జాతర"లో మంత్రి సమక్షంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం

## -జీఎంలు నరేంద్ర, కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని జీఎంలు నరేంద్ర సుధాకర రావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు (ఏపిఎ) తెలిపారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటు వంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రతినిధులతో గురువారం జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని సబ్ స్టేషన్ నుండి అడ్రియాల పోచమ్మ ఆలయం వరకు ఓవర్డ్ లైన్ పక్క నుండి రోడ్డు వేయడం, త్రీ సీమ్ పంచ్ ఎంట్రీ వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయడం, మొక్కలను నాటడం, ఓసీపీ-1 సి.హెచ్.పి



క్యాంటీన్ భవనం మరమ్మతులు చేయడం, అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గదిని నిర్మించడం, సెంటినరీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సీలింగ్, ఏ.సి లను మరమ్మతులు చేయడం, డైనింగ్ హాల్ లో సీలింగ్ చేయడం, చెట్ల పొదలను తొలగించి పూల మొక్కలు నాటడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ప్రవేశ ద్వారం వద్ద నీరు ఆగకుండా చేయడం, యోగా కేంద్రం చుట్టూ ఉన్న చెట్ల పొదలను తొలగించడం, ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ లో మహిళా ఉద్యోగులకు మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం, ఫిజియోథెరపీ పరికరాలను అమర్చడం, డిస్పెన్సరీ పైకప్పు మధ్యలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో రేకులు వేయడం, కోల్ కారిడార్ రోడ్డును ఓసీపీ-1 సైలో బంకర్ వరకు విస్తరించడం, సెంటినరీ కాలనీ తెలంగాణ సెంటర్ వద్ద సులబ్ కాంప్లెక్స్ నిర్మించడం, హౌస్ బిల్డింగ్ లోన్ రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు త్వరగా ఇవ్వాలని, సెంటినరీ కాలనీ జోన్-1, కృష్ణానగర్ కాలనీ మధ్య గల ఖాళీ స్థలంలో పార్కును ఏర్పాటు చేయడం, లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతిరావు, పరిపూర్ణ చారి, ఏరియా ఇంజనీర్లు వై.వి. శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, కె.జనార్ధన్, ప్రవీణ్ వి పాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్ర శేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయ్ భాస్కర్, కళ్యాణ్ చక్రవర్తి, నాగేశ్వర రావు, పాపయ్య, షబ్బీరుద్దీన్, మేఘన, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డులతో ప్రయోజనాలు.. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి

**సూర్య మెట్‌పల్లి**




అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా న్యాయవాదులకు జారి చేసిన హెల్త్ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన బార్ అసోసియేషన్ సభ్యులకు 2025-26 సంవత్సరానికి సంబందించిన హెల్త్ కార్డుల్ని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ హెల్త్ కార్డులతో రెండు లక్షల వరకు మెడి క్లెయిమ్ చేసుకోవచ్చని, 10 లక్షల వరకు యాక్సిడెంట్ కవరేజి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్, న్యాయవాదులు గంద్ర ప్రవీణ్ రావు, ఏలేటి రామ్ రెడ్డి, బోడ లక్ష్మణ్, పుప్పాల రామ్ భూపాల్, దయ్యా రాజారాం, కట్టా నర్సాగౌడ్, యండి రజాక్, పసునూరి సుదర్శన్, రాంపల్లి జగన్, మ్యాన నరహరి, యండి నయీమ్, గుమ్మడి రాజేశ్వర్, బత్తుల నవీన్, కోలా అశోక్ గౌడ్, మోరపు చిరంజీవి, చింతకుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు సౌదరి మహేందర్ యాదవ్, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, జీఎస్ఆర్ యువసేన ద్వారా గత 12 ఏళ్లుగా పెద్దపల్లి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్, సురేష్ రెడ్డి కి భగవంతుడు ఆయు ఆరోగ్యాలు ప్రసాదించాలని, వారు ప్రజాసేవలో ఇంకా నిత్యం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు అల్లెంకి రాజన్న, వెగోళం శ్రీనివాస్, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్ ,మల్కా భాగ్యలక్ష్మి, ఐగురం రామస్వామి, శేఖర్ మాస్టర్, చిట్టవేని సదయ్య, కనుకుంట్ల జోగేందర్, కొమ్మిడి కుమార్ రెడ్డి, నర్సిగోజు రమేష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మెంగాని కుమార్,నారగొని సాయి కిరణ్, అప్పని సురేష్, మైదామెషెట్టి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# కనికరం లేని కారుణ్య ఉద్యోగి

**- తల్లిని ఇంటిలో నుంచి గెంటివేత**

**- ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాలకు చెందిన నీరవేణి అనసూయ అనే వృద్ధురాలిని కారుణ్య నియామక పథకం కింద ఉద్యోగం పొంది మంచిర్యాల జిల్లా లో పని చేస్తున్న కొడుకు బుధవారం తమ స్వంత ఇంటిలో నుంచి గెంటివేయడంతో జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. తమ కోడలు ప్రోద్బలంతో తనను ఇంటి లో నుంచి గెంటివేశారని రోదిస్తు ఆ తల్లి చెప్పింది. వెంటనే ఆ వృద్ధ తల్లికి తన ఇంట్లో ఆ రాత్రి ఆశ్రయమిచ్చి భోజన వసతి సౌకర్యాలు హరి ఆశోక్ కుమార్ కల్పించారు.గురువారం ఉదయమే ఆ కొడుకుల వద్దకు తమ సంఘ ప్రతినిధులతో వెళ్లిన జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకు,కోడలుకు కారుణ్య నియామక ,వృద్ధుల సంరక్షణ చట్టాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు.నిరాదరిస్తే జిల్లా కలెక్టర్ సస్పెండ్ ,లేదా ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం ఉందన్నారు. ఈ కౌన్సెలింగ్ తో వారు స్పందించి తిరిగి తమ తల్లికి క్షమాపణలు చెప్పి తమ ఇంటిలోకి ఆహ్వానించారు. మళ్లీ వారి పోషణ,బాగోగులు చూసుకుంటామని సమ్మతి పత్రం రాసిచ్చారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాష్, పి.సి.హన్మంత రెడ్డి,విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఉత్సవ భవన నిర్మాణంకు నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోనీ సంఘ మిత్ర యూత్ సొసైటీ సభ్యులు దుర్గా మాత ఉత్సవ భవన నిర్మాణంకు నిధుల మంజూరు కోసం జగిత్యా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ సంఘ ఆధ్వర్యం లో ఉత్సవ నిర్వహణ కోసం స్థలం సేకరించడం జరిగిందని,అట్టి స్థలంలో సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వహణ చేయడం జరుగుతుందని,ఇట్టి స్థలంలో భవన నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేసమ న్నారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి,గన్నె రాజిరెడ్డి,రవీందర్ రావు,సంఘమిత్ర యూత్ అధ్యక్షులు జే.సుధాకర్ రెడ్డి,సభ్యులు పటేల్ శివ, అనిల్,గంగారెడ్డి,సుదర్శన్ రెడ్డి,ముత్యంరాజు,గోపాల్, జిత్తు,రంజిత్ రెడ్డి,శ్రీనివాస్, కిరణ్,జగన్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రం లో పలు వార్డులలో 70 లక్షల రూపా యలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.10 వ వార్డు లింగంపేట లో రూ.25 లక్షల నిధులతో ,12 వవార్డు ఉప్పరిపేట లో రూ.25 లక్షల నిధులతో, 13 వ వార్డులో 20 లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణానికి శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిషన ర్ స్పందన, ,పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, de లు వరుణ్, ఆనంద్, నాయ కులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,తురగ రాజీ రెడ్డి, భారతి రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి,పవన్,ప్రవీణ్ రావు,అహమ్మద్, ఫిరోజ్ ,ప్రవీణ్,జావేద్, AE లు,మాజీ కౌన్సిలర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద మట్టి పోయించాలని మున్సిపల్ కమిషనర్‌కు విహెచ్‌పి నాయకుల వినతి

**సూర్య జగిత్యాల అర్బన్**



విశ్వహిందూ పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల లోని మున్సిపల్ ఆఫీసు లో కమిషనర్ స్పందనకు వినతి పత్రం సమర్పించారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని గత సంవత్సరం జగిత్యాల పట్టణంలోని గణేష్ మంటపాలకు జగిత్యాల మున్సిపల్ వారు గణేష్ మంటపాలకు ప్రతి వార్డు మంటపాలకు మొరం పోసి మున్సిపల్ బ్లేడు బండితో చదును చేయడం జరిగింది కావున ఈ సంవత్సరం కూడా గణేష్ మంటపాలకు మొరం పోపించగలరని అదే విధంగా ప్రతి మంటపం వద్ద సానిటరీ సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలోజగిత్యాల నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, నగర కార్యదర్శి ఎదురుగట్ల పరంధాం, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ జిల్లా సహా కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గర్భిణీలు బాలింతలు, శిశువులు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని మంథని ఐసిడిఎస్ సిడిపిఓ ఉప్పులేటి పుష్పలత అన్నారు. గురువారం మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష డిడబ్ల్యూఓ వేణు గోపాల్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు , బాలింతలకు ప్రత్యేక ఆధార్ సెంటర్ క్యాంపును గురువారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ క్యాంపును శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ పుష్పలత తెలిపారు. ఇందులో ఫేస్ రికగ్నైజేషన్ ఆధార్ కార్డు అప్డేట్ లేనివారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణీలు మహిళలు బాలింతలు, చిన్నారి లను ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మల్యాల భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు

## - వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

సూర్య జగిత్యాల

ఆగస్టు 27వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు, సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పీలు, సి.ఐలతో జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ ఉత్సవాలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండపాల్లో, శోభాయాత్రలో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం



ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభ యాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

**- వాస్తవాలను తెలుసుకోకుండా సోషల్ మీడియాలో పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్ట్ ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను వాట్సాప్, ఫేస్బుక్‌ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు బైండోవర్ చేయడం జరిగింది అని తెలిపారు. కావున సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానాలైనా సందేహాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత, లా & ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు. సమావేశంలో డిఎస్పీలు రఘు చందర్, రాములు,SB ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సి.ఐలు, అనిల్ కుమార్,సుధాకర్,కరుణాకర్, పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి

**- ఎస్సై రమేష్**

సూర్య ఓదెల

ఓదెల మోడల్ స్కూల్ లో పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు.విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉంటూ మంచి భవిష్యత్తు కోసం ప్రణాళికతో చదువు కోవాలన్నారు. ఉపాధ్యాయులు బంగారు భవిష్యత్తుకు మార్గనిర్దేశకులని కాబట్టి వారి పట్ల మర్యాదతో ఉండాలని, ఉపాధ్యాయులు మందలించిన అది విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్య బోధించడం కోసం మాత్రమే అని గుర్తించాలని, ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని, చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని ,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, మత్తు పదార్థాలకు గుట్కా, మద్యపానం, గంజాయి లాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. అమ్మాయిలు, మహిళలు పట్ల గౌరవం కలిగి ఉండాలని, ఈవ్ టీజింగ్, రాగింగ్ వంటి వాటి జోలికి జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

## కొడిమ్యాల ముదిరాజ్ మొదటి సంఘంలో నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా బల్ల చిన్న అంజయ్య**

సూర్య కొడిమ్యాల

కొడిమ్యాల పట్టణంలో ముదిరాజ్ సంఘం మొదటి సంఘం సభ్యులు గురువారం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బల్ల చిన్న అంజయ్య ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం కోసం తగిన సమయం కేటాయించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అందరిని కలుపుకొని వెళ్తానని అన్నారు.చొక్కల అంజయ్య, ప్రచార కార్యదర్శిగా, కార్యవర్గ సభ్యులుగా చొక్కల రాజేశం, చొక్కాల రాయమల్లు, బైరి సూరి, చొక్కల నాగార్జున ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ దేవాలయానికి వంట పాత్రల బహుకరణ

సూర్య, వీణవంక



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ దేవాలయంలో ప్రతి శుక్రవారం గత 26 వారాలుగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. దీనికి కావలసిన వంట పాత్రలను శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన కీర్తి శేషులు నూనె వీరయ్య-ఓదమ్మ దంపతుల జ్ఞాపకార్థం గురువారం వారి కుటుంబ సభ్యులు, కుమారుడు-కోడలు నూనె సతీష్-పద్మ, మనుమరాలు, మనుమడు సౌమ్య, రాజులు రూ.6000 విలువ గల వంట పాత్రలు బహుకరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము చేస్తున్న కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు మాకు వెంట ఉంటూ ఆర్థిక సహకారం అందిస్తున్న దాతలందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరిని పెద్దమ్మతల్లి ఎల్లవేళలా కాపాడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రాయణవేణి అంజి, రాయణవేణి సాగర్, అర్సం సాయి, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, మాజీ వార్డ్ మెంబర్ స్వరూప-చంద్రయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు రాయణవేణి మధునయ్య, డైరెక్టర్ రాయణవేణి కనుకయ్యలు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం వెంటనే లాభాల వాటా ప్రకటించాలి

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి యాజమాన్యం వెంటనే లాభాల వాటా ప్రకటించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్(బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పొన్నమనేని వేణు గోపాలరావులు అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 సిహెచ్‌పిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు, ప్రభావిత గ్రామ పిల్లలకు సి.బి.ఎస్.ఇ. స్కూల్ ద్వారా ఉచిత విద్యా అందచేయాలని, గోదావరిఖనిలో కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం ద్వారా ఉచిత వైద్యం అందించాలని, కొత్త గనులు ఏర్పాటు చేయడం ద్వారా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని,సింగరేణికి రావాల్సిన బకాయిలు సుమారు రూ.42,000/- చెల్లించాలని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభం నుంచి 40 శాతం బోనస్ చెల్లించాలని, కోల్ ఇండియా మాదిరిగా భత్యం లా పై ఆదాయపన్ను సింగరేణిలో అమలు పరచాలని, తదితర డిమాండ్ లను నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్జీ-3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ మినుగు సంతోష్, ఫిట్ సెక్రటరీ రాజ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వ్యవసాయ "యాంత్రీకరణకు" దరఖాస్తు చేసుకోండి

**- వ్యవసాయ శాఖ అధికారిని త్రివేదిక**

సూర్య రామడుగు



వ్యవసాయ యాంత్రీకరణ SMAM-2025లో భాగంగా రామడుగు మండలానికి 190-బ్యాటరీ లేక మాన్యువల్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు 30-పవర్ స్ప్రేయర్లు 10-రోటవేటర్లు 02-సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్లర్లు13-(డిస్క్ హేరోకల్టివేటర్ కేజ్ వీల్స్ MB ప్లవ్ రోటో పడ్లర్ లలో ఏదైనా ఒకటి)01-బండ్ ఫార్మర్(నాన్ PTO) 01-పవర్ విడర్ 02-బ్రష్ కట్టర్లు02-పవర్ టిల్లర్లు 02-స్ట్రా బెలర్లు మంజూరు చేశారు.చిన్న సన్న కారు రైతులకి మహిళా రైతులకి ఎస్సీ ఎస్టీ రైతులకు 50% సబ్సిడీ చొప్పునఇతర రైతులకి 40% సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని ఏవో త్రివేదిక తెలిపారు. ఇందుకోసం కావలసిన రైతులు అప్లికేషన్ ఫారం ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ బుక్2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ట్రాక్టర్ ఆర్సి మండల తాసిల్దార్చే జారీ చేయబడిన చిన్న సన్న కారు రైతు సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుందని ఆసక్తిగల రైతులు పైన పేర్కొన్న జిరాక్స్‌లు దరఖాస్తు ఫారంతో జత చేసి మండల వ్యవసాయ శాఖ అధికార కార్యాలయంలో సెప్టెంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏవో ఇంజాపురం త్రివేదిక తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ చేరిక

సూర్య వేములవాడ




వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రేగులపాటి కృష్ణదేవరావు. మాట్లాడుతూ గతంలో వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలిచినవారు కనీసం చూద్దామంటే కనిపించలేదని, కానీ ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన నెరవేరుస్తూ ముందుకు పోతానని పేర్కొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించడంలో బోధనోప కరణాలు కీలకం

సూర్య ఎండపల్లి



విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించడంలో బోధనోప కరణాలు కీలకమని మండల విద్యాధికారి జి. రామచంద్రం, అన్నారు మండలంలోని తొలిమెట్టు బోధనోపకరణాల ప్రదర్శన మేళా గురువారం నిర్వహించారు,ఈ మేళాలో తెలుగు, ఇంగ్లీషు, గణితము,పరిసరాల విజ్ఞానం బోధనా అంశాల పైన బోధనోపకరణాల సామాగ్రి తయారీ వాటి ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు సులభంగా నేర్చుకునే విధంగా సొంతంగా విద్యార్థులు భాగస్వాములై కృత్యాలు చేస్తూ,తమకు అర్థమయ్యే విధంగా ఇతరులకు కూడా చెప్పే విధంగా ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి. రామచంద్రం పాల్గొనీ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకమైన విద్య అందించడంలో బోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయని అదేవిధంగా అర్థవంతంగా ఉండడంతో పాటు తరగతి గతి అందంగా ఉంటుందని, విద్యార్థులు అందరూ ఉత్సాహంగా బోధన అభ్యసన ప్రక్రియలు నేర్చుకుంటారని నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ పాతగూడూరు గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీమతి రాధారాణి అలాగే ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రాథమికొన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. అలాగే ఈ దీనిలో ఉత్తమమైన ప్రదర్శన అంశాల్ని తెలుగు, ఆంగ్లము, గణితము , పరిసరాల విజ్ఞానంకు సంబంధించిన పది భోదనోపకరణాలను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం, ప్రశంస పత్రాలు అందించడం జరిగింది.

# చేనేత, చేతివృత్తులపై జీఎస్టీని పూర్తిగా ఉపసంహరించుకోండి

## - పిఎం నరేంద్ర మోడీకి ఎమ్మెల్సీ ఎల్.రమణ లేఖ.

**సూర్య జగిత్యాల:**



చేనేత, చేతివృత్తుల రంగాలపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీ వల్ల లక్ష లాది మంది కళాకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే ఈ రంగాలపై జీఎస్టీని పూర్తిగా ఉపసంహరించుకోవాలని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి, జీఎస్టీ కౌన్సిల్ చైర్మన్ నిర్మల సీతారామన్ లను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ రమణ చేతివృత్తుల కళాకారుల సమస్యలను, నష్టాలను తన వారికి లేఖ రాశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారుల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రధాన మంత్రి, వారిపై పన్నుల భారాన్ని మోపడం సమంజసం కాదని ఇది వారి జీవితాలపై, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. చేనేత రంగం దేశంలో సుమారు 35 లక్షల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తోంది, వీరిలో 72% మహిళలే ఈ రంగంపై విధించిన 5% జీఎస్టీ పన్ను వల్ల చాలా మంది జీవనోపాధి కోల్పోయి, ఆర్థికంగా మరింత వెనుకబడ్డారని రమణ ఆవేదన వ్యక్తం చేశారు. జిఎస్టి వల్ల ఉత్పత్తి వ్యయం పెరిగి నూలు, రంగులు, అల్లికలు, చేనేత ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరిగి, వినియోగదారులకు అందుబాటులో లేకుండా పోయాయి. దీనివల్ల పవర్‌లూమ్, మిల్లులో తయారు చేసిన వస్తువులతో చేనేత పోటీ పడలేకపోతోందనీ, చేతివృత్తుల పరిశ్రమలు పనికిరాకుండా పోతున్నాయని తెలిపారు.జీఎస్టీ రిటర్న్‌ల ఫైలింగ్ విధానం చాలా సంక్లిష్టంగా ఉంది. సంవత్సరంలో పలు మార్లు రిటర్న్‌లు ఫైల్ చేయాల్సి రావడంతో, చిన్న కళాకారుల సంస్థలు అదనపు ఖర్చులను భరించలేక మూత పడి సుస్థిరతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. చేనేత, చేతివృత్తులు పర్యావరణానికి ఎటువంటి హాని చేయకుండా, స్థానిక వనరులను ఉపయోగించుకుంటూ ఉత్పత్తులను తయారు చేస్తాయి. ఒకవైపు పర్యావరణ సుస్థిరత గురించి మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం, ఇలాంటి పరిశ్రమలపై పన్ను వేయడం విచారకరం."ఆజాదీ కా అమృత్ కాలంలో స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నమైన చేనేత వస్త్రాలపై పన్ను విధించడం ఒక రకంగా స్వదేశీ స్ఫూర్తిని దెబ్బతీయడమే. భారతదేశ కళా వారసత్వానికి చిరుదీపం లాంటి ఈ కళాకారులకు ప్రజాస్వామ్య ప్రభుత్వం మెరుగైన అవకాశాలు కల్పించాలనీ కోరారు. చేనేత, చేతితో తయారు చేసిన ఉత్పత్తులు, హస్తకళలతో పాటు ఇతర గ్రామీణ ఆధారిత పరిశ్రమలపై జీఎస్టీని పూర్తిగా ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ మహబూబ్ నగర్ సభలో మాట్లాడుతూ, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేతపై విధించిన జీఎస్టీని పూర్తిగా ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. ఈ లోపు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, చేనేతపై ఉన్న 5 శాతం జీఎస్టీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు రాష్ట ప్రభుత్వమే భరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని తన లేఖలో కోరారు.త్వరలో జరుగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరయ్యే ప్రతినిధులు సమావేశంలో చేనేత పై ఉన్న జీఎస్టీని తొలగించే విధంగా గట్టిగా వాదించాలని ఎమ్మెల్సీ రమణ తన లేఖలో కోరారు.

## కల్వచర్లలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**




శ్రీ సత్యసాయిబాబా వారి శతజ యంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్త ంగా జరుగుతున్న గ్రామోత్సవంలో భాగంగా ఈ నెల 23 శనివారం రోజు మధ్యాహ్నం నుండి రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం వేడుకను నిర్వహిస్తున్నట్లు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సమితి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ వేడుకలో మొదట కలవచర్ల బస్టాండ్ నుండి శివాలయం వరకు స్వామివారి పల్లకీ సేవ వేడుక, అనంతరం శివాలయంలో భక్తులచే శ్రీ సత్యసాయి గాయత్రి కర్పూర హెూమం, స్త్రీ మూర్తులచే కుంకుమ పూజ, బాలవికాస్ వారిచే వేద పారాయణం, శ్రీ సత్యసాయి అష్టోత్తరం, తదితర ఆధాత్మిక కార్యక్రమాల నిర్వహణ, అనంతరం గ్రామ సేవకులైన పారిశుధ్య, ఆశా కార్మికులకు, వైద్య సేవకులకు చిరు సత్కారం. భీమరథ శాంతి, కన్వీనర్ సందేశం, మంగళ హారతి, మహా ప్రసాదం పంపిణి, నూతన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేసే ఇంటింటా సాయి-ప్రతి ఇంటా సాయి మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులందరూ హాజరై స్వామి వారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

## ఆర్టీసీ బస్సు కిందపడి ఇద్దరు విద్యార్థులకు గాయాలు

**సూర్య మానకొండూర్**

ఆర్టీసీ బస్సు కింద పడి ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి. మండలంలోని పోచంపల్లి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి, 8వ తరగతి చదువుతున్న మండలంలోని చెంజర్లకు చెందిన అశ్విక్ తేజ, అభిషేక్ అనే విద్యార్థులు బస్సు కింద పడి తీవ్రగాయాలు అయ్యాయి. పాఠశాల అయిపోగానే విద్యార్థులందరు బస్సు కోసం బస్టాండ్ వద్ద వేచి ఉన్నారు. ఆదర్శ పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సును కేటాయించారు. అందులో బాగంగా విద్యార్థుల వద్దకు చేరుకున్న ఆర్టీసీ బస్సు పోచంపల్లి మీదుగా మద్దికుంట వైపు వెళ్లేందుకు డ్రైవర్ మలుపుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. బస్సును మలుపుతున్న క్రమంలో విద్యార్థులు ఎక్కేందుకు ప్రయత్నించి వెనుక టైర్ కింద పడి అశ్విక్తేజ, అభిషేక్లకు తీవ్రగాయాలు అయ్యాయి. కాగా 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించడంతో హైదరాబాద్ కు తరలించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## సెప్టెంబర్ 7న హైదరాబాద్‌లో జరిగే సదస్సును విజయవంతం చేయండి.

**సూర్య సెంటినరీ కాలనీ**



ఐఎఫ్టీయూ రాష్ట్ర పిలుపులో భాగంగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ చేయాలని, కనీస వేతనం 26,000 ఉండాలని, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ లో సెప్టెంబర్ 7న జరిగే సదస్సును జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, ఉపాధ్యక్షులు బి.అశోక్ లు పిలుపునిచ్చారు. ఆర్జీ-2, ఆర్జీ-3 డివిజన్ లలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు 2013 సంవత్సరంలో హై పవర్ కమిటీ వేతనాలు ఇస్తామని అగ్రిమెంట్ జరిగిందని, దాని అమలుకు సింగరేణి యాజమాన్యం పూనుకోవడం లేదన్నారు. వెంటనే హై పవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ హై పవర్ వేతనాలు,చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, సింగరేణిలో వచ్చే లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు 15 శాతం లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓసిపి-1 ఫిట్ కార్యదర్శి పి.లింగయ్య, పోతన కాలనీ జోన్ సెక్షన్ కార్యదర్శి బొంతల రాజేశం పి.రమేష్, జి.లింగయ్య, పి.రాజనర్సు, పి.సంపత్, ఎస్.సతీష్, ఎస్కె.ఇమామ్, రాజమౌళి, నర్సింగ్, ఆవునూరి వెంకటస్వామి, ఇరుగురాల మల్లేష్, ఆవునూరు సుగుణ, రామగిరి పద్మ ,సులోచన, బండి ఎల్లక్క, పెద్ద పద్మ, కమల, చింతల శారద, రమేష్ ,హరిబాబు, ఇరుగురాళ్ల శంకర్, పోచక్క, చిన్న సుగుణ, వడ్లకొండ గంగవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొత్తూరు సురేష్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భవిత వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలసి ఆయన తన జన్మదిన వేడుకలు పొత్తూరి సురేష్ బాబు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భవిత వృద్ధుల ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తదనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు అరటి పండ్లు ఆపిల్స్ పండ్లను పంపిణీ చేశారు. 25 కేజీల రైస్ బ్యాగ్ ను అందజేసి వృద్ధుల పట్ల తనకు ఉన్న ప్రేమను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు అతికం రాజశేఖర్ గౌడ్,పెగ్గర్ల మహేందర్, ఎడపల్లి వంశీ ,రవి ,వంశీ పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల స్ఫూర్తితో జిల్లాలో సీపీఐని బలోపేతం చేస్తాం

### సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

**సూర్య కరీంనగర్**




గ్రామ,మండల,జిల్లా మహాసభలు సంపూర్ణంగా నిర్వహించుకోని రాష్ట్ర మహాసభలు నిర్వహించుకుంటున్న నేపధ్యంలో అనేక ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి రానున్న కాలంలో మహాసభల స్ఫూర్తితో జిల్లాలో సీపీఐ ప్రజలకు మరింత చేరువై బలోపేతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు.మేడ్చల్ జిల్లా గాజుల రామవరం లో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర ప్రతినిధుల మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి ప్రవేశ పెట్టిన రాజకీయ ముసాయిదా, కార్యక్రమాల రిపోర్ట్ పై జరిగిన చర్చల్లో గురువారం సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో 16 మండలాలకు గాను 15 మండలాల్లో పార్టీ నిర్మాణం,సభ్యత్వం కలిగి ఉండి నిత్యం ప్రజా సమస్యలపై పార్టీ తో పాటు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను నిర్వహిస్తున్నామని, జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రాష్ట్ర మహాసభలో జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమాజంపై మార్వాడీల పెత్తనం

### - బంద్‌కు విశ్వకర్మల మద్దతు

**సూర్య హుజురాబాద్**




తెలంగాణ సమాజంపై మార్వాడీలు పెత్తనం చలాయిస్తూ కులవృత్తులకు స్థానం లేకుండా చేస్తున్నారని విశ్వ కర్మ సంఘం మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ మార్వాడి వ్యాపారాలు చేసే వ్యాపారాల వల్ల విశ్వకర్మల వృత్తి పూర్తిగా దెబ్బతింటున్నదని అన్నారు. మార్వాడీలు విశ్వకర్మల వృత్తిని కబళిస్తున్నారని, దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. మార్వాడీలు అన్ని రకాల వ్యాపారాలు చేస్తూ నాణ్యత లేని నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంత వ్యాపారుల వ్యాపారాలు క్షీణించడానికి కారకులవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాంతం - మన వ్యాపారం అనే నినాదంతో ముందుకు పోవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. మార్వాడీల గో బ్యాక్ ఉద్యమానికి ఓయూ జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్చిన రాష్ట్ర బంద్ కు విశ్వకర్మల మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో విశ్వకర్మ సంఘం నాయకులు నందగిరి శ్రీనివాస్, రాంపల్లి బిక్షపతి, రావుల వేణు, వేమునూరి శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యం, వివేకానంద చారి, బిక్షపతి, పంచకోటి సత్యనారాయణ, బండ్లోజు లింగమూర్తి, రాంపల్లి రాజ్ కుమార్, నాంపల్లి మహేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 28 నుండి మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 28 నుండి సెప్టెంబర్ 1 వరకు హుజురాబాద్ మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు హుజురాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని క్రీడోత్సవాల నిర్వహణపై వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి క్రీడ ఉత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహించడానికి నిర్ణయించారు. క్రీడోత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులను క్రీడోత్సవాలకు పంపించాలని అన్నారు. క్రీడోత్సవాల వల్ల పిల్లల్లో క్రీడా శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, భాగ్యలక్ష్మి, రేణుక, అనిల్ కుమార్, సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ పరామర్శ

**సూర్య, వీణవంక**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరులు కవ్వంపల్లి రాజేశం బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు గురువారం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని తెలిపారు. ప్రణవ్ వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, గెల్లు శ్రీనివాస్, మాజీ జడ్పీటిసి దాసరపు ప్రభాకర్, నాయకులు కనకం వెంకట స్వామి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులోన్ స్కీములను

# ప్రభుత్వం ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్ట పెట్టే ప్రయత్నం చేస్తుంది

### - ఈ నెల 25న కలెక్టరేట్ ముందు ధర్నా

### - భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గుంటుకు నరేందర్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు మండల కమిటీ అధ్యక్షులు భూక్య వెంకటి జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గుంటుకు నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం విశిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ సంబంధించి మెటీరియల్స్‌కు ధరలు విపరీతంగా పెరిగి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పాటు నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ



వెల్ఫేర్ బోర్డులోని స్కీములను ప్రభుత్వం ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్ట పెట్టే ప్రయ త్నం చేస్తుందని అన్నారు. పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. మండలంలోని స్థానిక భవన నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై భవన నిర్మాణం కార్మిక సంఘం సిఐటి ఆధ్వర్యంలో ఈనెల 25 సోమవారం రోజున ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పెద్ద ఎత్తున సిఐటియు భవన నిర్మాణ కార్మికులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూసరాజం, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు శంకర్, మాజీ మండల అధ్యక్షులు మల్లారం దేవయ్య, తుడుము ఎల్లం,తుడుము శ్రీనివాస్,ఎడపెల్లి రాజల్లయ్య,గంగిపల్లి అంజయ్య,పొత్తూరి రాజం, మల్లారపు రవి, దండవుల శీను, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేసిన ఇద్దరికి 3 ఏళ్ల జైలు శిక్ష

**సూర్య - పెద్దపల్లి రూరల్**

గంజాయి సరఫరా చేసిన కేసులు పెద్దపల్లి జిల్లా కోర్టు ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన సయ్యద్ సలీం, బీహార్ కు చెందిన అమరదీప్ కుమార్ పెద్దపల్లి మండలం బొంపెల్లిలో 4.7. 2020 న గంజాయి ప్యాకెట్లలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా బసంత్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్లు తేలింది. నిజామాబాద్ లోని గుర్తు తెలియని వ్యక్తి నుండి 2 కిలోల గంజాయిని రూ. 10,000 కొని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కొక్క ప్యాకెట్ ను రూ. 150 నుండి 200 అమ్మడానికి బొంపల్లి గ్రామంలో తిరుగుతుండగా అప్పటి బసంతనగర్ ఎస్ఐ జానీ పాషా కేసు నమోదు చేసి పెద్దపల్లి సీఐ ప్రదీప్ కుమార్ కేసును విచారణ చేసి నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన జిల్లా కోర్టు న్యాయమూర్తి సునీత కుంచాల నేరం రుజువు కావడంతో ఇద్దరికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ఏసిపి గజ్జి. కృష్ణ పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సీఐ కె. ప్రవీణ్ కుమార్, రూరల్ ఎస్సై మల్లేష్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎస్. వెంకటేశ్వర్లు, సిఎంఎస్ పి.కోటేశ్వర రావు, ప్రాసిక్యూషన్ బృందానికి రామగుండం సిపి(డీఐజీ) అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలిపారు.

## రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల సరఫరా

**-వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్**

**సూర్య, సెంటినరీ కాలనీ 06 :**



రామగిరి మండలానికి గాను సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ గుడికందుల అరవింద్ తెలిపారు .అందులో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్స్ బ్యాటరీ స్ప్రేయర్స్ - 89(సబ్సిడీ రూ .1,000), పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ - 18(సబ్సిడీ రూ.1,000), రోటోవేటర్స్ మొత్తం-5(సబ్సిడీ రూ.50,000), సీడ్ కంఫర్ట్ డ్రిల్లర్-1(సబ్సిడీ రూ.30,000), ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొత్తం- 5(సబ్సిడీ రూ.20,000),బ్రష్ కట్టర్ మొత్తం-1 (సబ్సిడీ(రూ.35,000), పవర్ వీడర్-1(సబ్సిడీ రూ.35,000/), పవర్ టిల్లర్-1(సబ్సిడీ రూ.1 లక్ష), స్ట్రా బెలర్- 1(సబ్సిడీ రూ.2 లక్షలు) సబ్సిడీ వస్తుందని తెలిపారు. అప్లికేషన్ ఫారం, 2 పాస్ సైజ్ ఫోటోలు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ సంబంధిత యంత్రాలకి ఆర్ సి బుక్ జిరాక్స్ లను తీసుకుని వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ ఓసిపి-3 ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తూ గుండె పోటు తో మృతి చెందిన ఈపి గ్రీసర్ / హెల్పర్ సామల రాంమూర్తి భార్య సామల లావణ్యకి సుమారు రూ.15,36,639/- రూపాయల చెక్కును మేనేజర్ భారత్ కుమార్ అందచేశారు. ఈ సందర్భంగా మేనేజర్ భారత్ కుమార్ బాధిత కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో దేవుడు బాధిత కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని కోరారు. అదే విధంగా ఈ డబ్బులను పిల్లల చదువులకు వినియోగించాలని, మిగతావి జాగ్రత్త చేసుకోవాలని, ముఖ్యంగా ఎవరికి కూడా అప్పు ఇవ్వవొద్దని, వడ్డీ తక్కువైనా బ్యాంకులో ఎఫ్‌డి రూపంలో భద్ర పర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శాంసన్, సంక్షేమ అధికారులు సాయికృష్ణ, అజీజ్, సామల రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ రథముకు గోలి రమణయ్య 50 వేల విరాళం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మండల ప్రజల సౌకర్యార్థం కోసం వైకుంఠ రథంతో పాటు బాడీ ఫ్రిడ్జ కోసం కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన గోలి రమణయ్య రూ 50 వేల రూపాయలు విరాళంగా శ్రీరాంపూర్ వైకుంఠ రథం ట్రస్ట్ కు గురువారం అందజేశారు. గోలి రామనయ్యతో పాటు పొన్నమనేని దేవేందర్ రావు, నక్కలగిరి, కె కనుకయ్య లు తలో పదివేల రూపాయల చొప్పున విరాళం అందజేశారు. వీరితోపాటు మీర్జంపేటకు చెందిన గూడేపు సాంబశివరెడ్డి రూ 5 వేలు విరాళంగా అందజేశారు. మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలకు ఉపయోగించే వైకుంఠ రథమునకు దాతలు విరాళాలు అందించేందుకు ముందుకు రావాలని ట్రస్ట్ కన్వీనర్ మూల రమణారెడ్డి దాతలను కోరారు. ఈ సందర్భంగా 9949633181 ఈ నంబర్ కు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య, పులి కిషన్ రెడ్డి, మాదాసు సతీష్, పనాస మల్లయ్య, ఎండి ఖలీముద్దీన్, మొగిలి సదానందం, గోపగోని నారాయణ, ఆకుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ఘన సన్మానం

**సూర్య సుల్తానాబాద్**




లయన్స్ జిల్లా 320జి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ సేవలను గుర్తించిన జిల్లా 320 జి కార్యవర్గం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, కార్యదర్శి ఎరబెల్లి సుధీర్ రావు, కోశాధికారి తమ్మనవేని సతీష్ లను లయన్స్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు, రామకృష్ణ మూర్తి, లయన్స్ ఇండియా కౌన్సిల్ చైర్మన్ ఘట్టమనేని బాబురావు లు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా సమాజంలో అవసరార్థులకు అనేక వినూత్నమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, జిల్లాతో పాటు రీజియన్ లో ఉత్తమ సేవా క్లబ్బుగా గుర్తింపు పొంది, సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు మోర భద్రేశం, గుంటుక చంద్ర ప్రకాష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రేకులపల్లి శశాంక, మాటేటి సంజీవ్ కుమార్, వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, ధీకొండ భూమేష్, అనగాయ వినయ్, పిట్టల ప్రభాకర్, ఆసంపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ 2025- 26 స్కూల్ గేమ్స్ గురువారం స్థానిక ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో శ్రీరాంపూర్ మండల తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ లు ప్రారంభించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ జగదీశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని అలవరుస్తాయన్నారు.. విద్యార్థులకు క్రీడల వల్ల జట్టు కృషి, నాయకత్వం, ఓర్పు ,ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని అంతేగాకుండా క్రీడలు సామాజిక, వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజులో భాగంగా గురువారం బాలికల విభాగంలో అండర్- 14, అండర్ -17 కబడ్డీ, ఖో ఖో పోటీలను నిర్వహించామని, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జోనల్ స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బండి కుమారస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్ ,మణిమాల, దుర్గాప్రసాద్, నజీమ్ ,నరేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు ఎలాంటి జాప్యం

## లేకుండా (సీఎంపిఎఫ్) చెల్లింపుకు కృషి

**-సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-2 (రామగుండం) కె. గోవర్ధన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా (సీఎంపిఎఫ్) చెల్లింపుకు కృషి చేయడం జరుగుతుందని సిఎంపిఎఫ్ రామగుండం రీజినల్ కమిషనర్-2 కె.గోవర్ధన్ తెలిపారు. ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు రీజినల్ కమిషనర్-2 (రామగుండం) సిఎంపిఎఫ్ ఆధ్వర్యంలో "ప్రయాస్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భవిష్యనిధి, పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా "జీరో పెండెన్సీ" సాధించడం ముఖ్యలక్షణమని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబందించిన సిఎంపిఎఫ్ నెంబర్ అలాట్మెంట్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్ ను త్వరగా పూర్తి చేయాలని డిజిఎం (పర్సనల్) , అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు కోరారు. సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా (సీఎంపిఎఫ్) కోల్ మైండ్స్ ప్రావిడెంట్ ఫండ్ ను త్వరితగతిన చెల్లించడానికి కృషి చేయనున్నట్లు సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-2 (రామగుండం) కె. గోవర్ధన్ తెలిపారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సీఎంపిఎఫ్ కు సంబంధించిన పెండింగ్ పెన్షన్ సమస్యలు పరిష్కరిస్తున్న ట్లు పేర్కొన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా సీఎం పీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు. ఆర్జీ-2 ఏరియా కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) -అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్, సంక్షేమాధికారులు సాయికృష్ణ, అజీజ్, నరేష్, సిఎంపిఎఫ్ అధికారులు రమేష్ కుమార్, బి.కమలేష్ రావు, బి.శ్రీనివాస్ రావు, జి.అనిత, బి.వం ప్రసాద్, సంబంధిత క్లర్క్ లు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ గుర్తించి ఇచ్చిన రూరల్ పోలీసులు

**సూర్య కరీంనగర్**

మార్చి 3, 2023న చేగుర్తి గ్రామానికి చెందిన అమ్మిగల్ల అనిల్ తన ఫోన్‌ను బొమ్మకల్ గ్రామంలో పోగొట్టుకున్నాడు. ఈ మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేయగా, సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్‌ను పెద్దపల్లిలో గుర్తించి రికవరీ చేశారు. గురువారం రోజున ఆ ఫోన్‌ను యజమాని అనిల్‌కు అప్పగించారు. ఫోన్ ట్రేస్ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరాడుతుంది

**- సిపిఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జి.నాగయ్య**

**సూర్య మంథని**




సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంథని మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేశారు. రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను పరిశీలించిన అనంతరం కాకర్లపల్లి దళితులతో గ్రామం వరకు పాదయా త్ర నిర్వహించి గ్రామంలో సభనిర్వహించారు. ప్రజలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను సిపిఎం బృందానికి అందజేసిన అనంతరం మంథని కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయాన్ని కామ్రేడ్ నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య మాట్లాడుతూ, రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను భూమిలేని కాకర్లపల్లి నిరుపేద దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూరయ్య పల్లి గ్రామంలో 40 మంది ముదిరాజు కుటుంబాలు ఉంటున్నాయని, వీరి ప్రధాన వృత్తి చేపల పట్టడం కానీ వీరికి సొసైటీ చెరువు లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ప్రధాన వృత్తి లేకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. గత్యంతరం లేక వలసకూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వీరు చేపలు పట్టుకోవడానికి చెరువును చూపించాలని డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ముదిరాజులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇంకా చాలా సమస్యలను ప్రజలు సిపిఎం బృందానికి మొరపెట్టుకున్నారని, కొత్త పింఛన్లు ఇవ్వాలని, పింఛన్లను పెంచాలని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, గ్యాస్ బిల్లులు అందించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం విడుదల చేయాలని ఇంకా గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య,కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్ మంథని లింగయ్య, బాబు రవి, నక్క శేఖర్, వివేక్, రాజయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోదీ కానుక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**-విద్యార్థులు టాప్ ర్యాంకు సాధించి బండికి రిటర్న్ గిఫ్ట్ -కరీంనగర్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంగిడి కృష్ణారెడ్డి**

**సూర్య మల్యాల**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమం భాగంగా గురువారం మల్యాల మండలంలోని తాటి పెల్లి బల్వంతపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు జిల్లా విద్యాధికారి రాములు అందజేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి' నరేంద్రమోదీ కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారుముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాల బాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించి బండికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలోమాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య మండల విద్యాధికారి జయసింహ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. పిల్లి రాజశేఖర్. బొట్ల ప్రసాద్. రాచర్ల రాములు. సంఘని రవి. కొను శ్రీనివాస్. హరీష్. కటకం హర్షవర్ధన్. వంశీ. కొత్తూరు సందీప్.పాల్గొన్నారు.

## శాస్త్రీయ వ్యవసాయ సాగు పద్ధలతో అధికబడులు

**- వ్యవసాయ శాస్త్ర వేత్త డాక్టర్ సతీష్ చంద్ర**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సస్యరక్షణ చర్యలతో చీడపీడల నివారణ చేపట్టాలని, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, శాస్త్రీయ వ్యవసాయ సాగు పద్ధతులతో రైతులు అధిక దిగుబడులు పొందాలని కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్ర వేత్త డాక్టర్ సతీష్ చంద్ర, ఏవో నాగార్జున లు అన్నారు. గురువారం మండలంలోని గంగారం, కూనారం గ్రామాల్లో వ్యవసాయ క్షేత్ర పర్యటన చేసి రైతులకు సాగుపద్ధతులపై పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రస్తుతం అధిక వర్షాలతో పత్తి, మొక్కజొన్న పంటలకు చీడపీడలు వచ్చే అవకాశం ఉందని రైతులు తగు జాగ్రత్తలు తీసుకుని పంటలను కాపాడుకోవాలన్నారు. పత్తిలో నీరు నిలువ నిలిచి ముంపునకు గురి కావడంతో ఎదుగుదల లోపం ఉంటుందని దీని నివారణకు 19:19:19 (ఫాలిఫీడ్)లేదా మల్టి కె (13-0-45)లేదా 20:20:20 ఎన్నికె 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వివిధ రకాల తెగుల్లకు ఏవిధమైన మందులు వాడాలో రైతులకు సూచనలు అందించారు. ఈకర్యాక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

గర్భిణీలు బాలింతలు, శిశువులు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని మంథని ఐసిడిఎస్ సిడిపిఓ ఉప్పులేటి పుష్పలత అన్నా రు. గురువారం మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష డిడబ్ల్యూఓ వేణు గోపాల్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు , బాలింతలకు ప్రత్యేక ఆధార్ సెంటర్ క్యాంపును గురువారం ప్రారంభించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**-కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డుల ద్వారా విన్నపం**

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్ద కాలం దాటిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో అప్పటి టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే లేకుండా పరిపాలన కొనసాగించిందని వారు గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారుల డిమాండ్లన్నీ నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. కానీ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద ఎన్ని సార్లు గోడు వెళ్ళబోసుకున్న పట్టించుకోక పోవడంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి గురువారం పోస్టు కార్డుల ద్వారా వివరించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి గోగుల రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు గుర్రం దేవేందర్, దేవర్ల విజయకుమార్, ఎండి సర్వర్, కోసినేని రమేష్, కాజీపేట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజు పి.ఆర్.పి చెల్లింపు పై నల్లబ్యాడ్జిలతో అధికారుల నిరసన బాట

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 9వ రోజు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) పై కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా-అధికారుల సంఘం (సిఎంఓఏఐ) నాయకులు, సభ్యులు నిరసనలు వెల్లడించారు. సంస్థ వ్యాప్తంగా అధికారులందరూ నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసనలు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, పెద్ది నరసింహులు, పొనుగోటి శ్రీనివాస్, రాజీవ్, రాజ గోపాల్, దీటి చంద్రమౌళి, చిలుక శ్రీనివాస్, మత్సగిరి నరేందర్, చిట్టా వెంకటరమణ శర్మ, మల్లేష్, బి.నరేష్, వెంకటేశ్వర రెడ్డి, రమేష్, ఆర్జీ-2 డివిజన్ లో అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, జీఎం బండి వెంకటయ్య, ఎస్ఓటు జిఎం రాముడు, పర్సనల్ డీజీఎం అరవింద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, సివిల్ డీజిఎం ధనుంజయ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మేనేజర్ భరత్ కుమార్, ఐటీ మేనేజర్ అశ్విని, ఆర్జీ-1 డివిజన్ లో క్వాలిటీ జీఎం డి.బైద్య, అధికారులు చిలుక శ్రీనివాస్, ముప్పిడి రవీందర్ రెడ్డి, గుర్రం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ఎదుగుదలతో సామాజిక పురోగతి

**సూర్య, హుజురాబాద్:**

సమాజంలో మహిళలు సగానికి పైగా ఉన్నారని, వారు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజ పురోగతి సాధ్యమవుతుందని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణు మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య లు అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపాలిటి ఆధ్వర్యంలో 100 రోజుల స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మెప్మా సర్వసభ్య సమావేశం ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ మెప్మా ఆధ్వర్యంలో ఉన్న 27 సమాఖ్యలు పొదుపు ద్వారా లాభాల్లో ఉన్నారని అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని వారు సూచించారు. మహిళలు ఫుడ్ ప్యాకేజీ బ్రాండింగ్ చేయాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని విషయాల్లో ముందుకు సాగుతున్నారని, మహిళలు ఆర్థికంగా పురోగతి సాధిస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని అన్నారు. మహిళలు ఫుడ్ బ్రాండెడ్ గా తయారు చేయడం పట్ల వారిని అభినందించారు. ఈ మహాసభలో మెప్మా డిఎంసి శ్రీవాణి, మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, టిఎంసి మల్లేశ్వరి, స్త్రీ నిధి మేనేజర్ అనిల్, సిఎల్ఆర్పీ లు రమాదేవి, స్వరూప, పట్టణ సమాఖ్య ఓబిఎస్ అధ్యక్షురాలు స్రవంతి, కార్యదర్శి కళ్యాణి, కోశాధికారి నాజీయా, పలువురు ఆర్పీలు, ఎస్.హెచ్.జి సభ్యులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

**- కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటు లో నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ సూచించారు. గురువారం వివిధ గ్రామాలకు చెందిన గణేష్ మండపాల ఉత్సవ నిర్వాహకులతో స్థానిక పోలీస్ స్టేషన్ లో అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండపాల ఏర్పాటు సమయంలో విద్యుత్ తీగలు తగలకుండా విద్యుత్ షాక్ కు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డీజే లు ఏర్పాటు చేయవద్దని, ముందస్తు సమాచారం మండప నిర్వాహకులు ఇవ్వాలని, ఊరేగింపు సమయంలో పూజా కార్యక్రమాల సమయంలో నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవలసిన బాధ్యత నిర్వాహక కమిటీలపై ఉందన్నారు. పోలీసుల పర్యవేక్షణలో ఆయా కమిటీలు సహకరించాలని ఎస్సై కోరారు. విచ్చలవిడి నృత్యాలు చేయవద్దని భక్తి పాటలు ఆధ్యాత్మిక భావనలతో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సై పేర్కొన్నారు ఈ సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ కమిటీలు నిర్వాహకులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ పై మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు లేదు

**- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్**

**సూర్య, గంగాధర**

గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు లేదని గతంలో ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి నారాయణపూర్ నిర్వాసితుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ఘనుడు రవిశంకర్ అని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్ అన్నారు. నారాయణపూర్ నిర్వాసితుల సమస్యలను పట్టించుకోకుండా ఐదేళ్లు మొఖం చాటేశరన్నారు. సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడాలని రైతులు కోరితే, రాళ్ల వర్షం పడి పంట నష్టపోయాం అనుకో వాలని రైతులకు నిర్లక్ష్యమైన సమాధానమిచ్చిం దెవరో రైతులు మరచిపోరన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ఏనాడైనా సకాలంలో నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించిన



చరిత్ర నీకుందా అని ఎద్దేవా చేశారు. పంటలు సాగు చేయడానికి ముందే నారాయణపూర్ రిజర్వాయర్ కు సాగునీటిని విడుదల చేయించి రైతులపై తమకున్న చిత్తశుద్ధిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చాటుకున్నారన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నిర్వాసితులకు న్యాయం చేయలేక పోయిందని. అబద్ధపు హామీలు పబ్బం గడుపుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. నిర్వాసితులకు ఒక్క రూపాయి పరిహారమైన ఇప్పించావా, పుట్టిన ఊరు అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే గ్రామానికి ఏం చేశావన్నారు. మధురానగర్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా. చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాది కాలంలోనే నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తి, పరిహారం కోసం రూ.43 కోట్లు మంజూరు చేయించిన గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సమస్య అవగాహనతో పనిచేస్తున్నారు. అబద్ధం ప్రచారం మానుకోవాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బసి బుచ్చన్న,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,రోమాల రమేష్, సాగి అజయ్ రావు,వేముల అంజి,మంత్రి మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న పట్టించుకోరా

**- రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తాం - బీఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**

**సూర్య, చిగురుమామిడి**

మండలంలో యూరియా దొరకక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని,చిగురుమామిడి మండలంలో ఎక్కువగా వరి,పత్తి, మొక్కజొన్న పంటలు లక్ష ఎకరాల వరకు ఖరీఫ్ సీజన్లో సాగు చేయడం జరుగుతుంది. యూరియా లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచమట రవీందర్ గౌడ్ తెలిపారు.ఈ పంటలకు 15వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసర ముంటుందని,జిల్లా వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదికలను రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వంకు సకాలంలో ఇవ్వ వలసి ఉండగా కానీ ఇక్కడ ఇద్దరి మంత్రుల సొంత నియోజక వర్గంలు అయినాకేంద్రమంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ యూరియా అందించడంలో విఫలం అవడం



వల్లే నేడు ఎరువుల దుకాణాల ముందు, వ్యవసాయ సహకార పరపతి సంఘం ముందు రైతులు,మహిళా రైతులు తెల్లారకముందే 5గంటలకే చేరుకుని లైన్ లో చెప్పులు పెట్టి 24గంటలు ఉన్న ఒక బస్తా దొరికే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత 50సంవత్సరాల నుండి యూరియాకు ఇచ్చే సబ్సిడీ 2500 రూపాయలు కేంద్ర ప్రభుత్వం తప్పించుకోవడానికి నానో యూరియా,డిఏపి లను వాడాలంటూ రైతులకు ఎరువులు అందించడంలో జాప్యం చేస్తున్నారని రవీందర్ మండిపడ్డారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో తిరగడమే తప్ప ఎరువులను సరైన కాలంలో అందించడంలో విఫలమైందన్నారు.ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో రైతులకు న్యాయం జరిగే వరకూ బీఎస్పీ పార్టీ కొట్లాడుతుందని పార్టీ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో ఈ దొంగ నాటకాలు ఆడుతున్న పార్టీలకు రైతులు సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్,ఎలగందుల శంకర్,మొగిలిపాక శ్రీనివాస్,చిగురుమామిడి బిఎస్ పి పార్టీ మండల అధ్యక్షులు ఎలగందుల శ్రవణ్ కుమార్,రైతులు గడ్డం కొండల్ రెడ్డి,చిట్యాల మోహన్,మేకల బొందయ్య, బొట్ల పోచయ్య, వంశీ రెడ్డి, మిరుదొడ్డి పోచయ్య, పొన్నం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో మోడీగిఫ్ట్ సైకిల్ల పంపిణి

**సూర్య, కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కుమార్ పుట్టిన రోజున, తమ పార్లమెంట్ పరిధి లోని అన్ని మండలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని – విద్యార్థులకి మోడీ గిఫ్ట్ పేరున కార్యక్రమం మొదలు పెట్టగా గురువారం కొడిమ్యాల ఉన్నత పాఠశాల లో సైకిల్ పంపిణి కార్యక్రమం కొడిమ్యాల మండల బీజేపీ అధ్యక్షులు బండ నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి మండలం లోని అధికారులు ఎంపీడీఓ స్వరూప, ఎంఈఓ శ్రీనివాస్, ఎస్ఐ సందీప్ కుమార్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంపీడీఓ స్వరూప మాట్లాడుతు విద్యార్థులు,ఇట్టి సైకిల్ ఉపయోగించుకొని, సమయానికి పాఠశాలకి చేరుకునేదుకు మరియు ఎక్కువ సమయం చదువు కోసం కేటాయించడానికి ఉపకరిస్తాయని తద్వారా ఉత్తీర్ణత సాదించాలి అని సూచించారు.ఎస్ ఐ సందీప్ మాట్లాడుతు విద్యార్థి దశలో ప్రతి ఒక్కరికి సైకిల్ పైన బడికి రావడం అనేది ఒక మంచి అనుభూతిని ఇస్తుందని, శారీరకంగా మానసికంగా సైకిల్ తొక్కడ ము వలన ఆరోగ్యము, చదువు పైన ఏకగ్రత పెరుగుతాయి అని.. విద్యర్థుల హాజరు శాతం పెంచేందుకు కోసం సైకిల్ ఇవ్వడం శుభ పరిమాణం అని కొనియాడారు. బీజేపీ మండల అధ్యక్షులు బండ నర్సింహా రెడ్డి మాట్లాడుతు. విద్య సర్వంగిన వికాసానికి, పదవ తరగతి లో సాధించే ఉతీర్ణత మీ యొక్క భవిషత్తు ను నిర్ణయిస్తుంది. కావున ఈ సైకిల్ ఉపయోగించుకొని అదనపు తరగతి లకి, ఉదయం. సాయంత్రం వచ్చేందుకు సులభం చేసుకొని ఉతీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమతా – నరసింహ రెడ్డి మాట్లాడుతు బండి సంజయ్ గారు విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని ఈ సైకిల్ పంపిణి చేస్తున్నారని.విద్యార్థులు క్రమ శిక్షణ తో చదివి 100% ఉతీర్ణత సాధించాలని కోరారు. మండలం లోని వివిధ గ్రామంలో నాయకులు, జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబెర్స్ చల్ల శ్రీనివాస్ రెడ్డి,రేకులపల్లి రవీందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొలకాని సాయి బాబా, గుంటుక అంజి. బండి అనిల్, కంచెర్ల అఖిల్, మచ్చ రాజు, మంచాల భూమేష్, పులి తిరుపతి, భైరీ హరీష్, రాజు, పెద్ది శ్రీనివాస్, గంగవర్ధన్, బాల్కమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వట్టిమల్ల ఆరాధ్య

**సూర్య, కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండ లం వట్టిమల్లకి చెందిన ఎస్.ఎ.టి.జి (SA TG) అకాడమీ విద్యార్థి లాకవత్ ఆరాధ్య స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఈనెల 18, 19వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 15 వాలీబాల్ టోర్నీలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక య్యింది. ఈ నెల 25న మహారాష్ట్రలోని పూణేలో ప్రారంభమయ్యే ఈ జాతీయ క్రీడల్లో ఆరాధ్య తెలంగాణ రాష్ట్రం తరపున ఆడనుంది.జాతీయ స్థాయిలో ఎంపికైనా ఆరాధ్యను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమనేని శ్రీకుమార్, డి వై ఎస్ వో రాందాస్, ఎస్ఏటిజి అకాడమీ కోచ్‌లు అభినందించారు.

## జగదాంబ తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**సూర్య, గంభీరావుపేట**

తమ సాంప్రదాయాలను కాపాడుకుం టూ ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను గిరిజనులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఏటా శ్రావణమాసంలో గిరిజన తండాలో తొమ్మిది రోజులపాటు తీజ్ ఉత్సవాలు సందడిగా జరుగుతుంటాయి. గంభీరావుపేట మండలం జగదాంబ తండాలో గురువారం తీజ్ ఉత్స వాలను బంజారా లంబాడా మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చి తీజ్ వేడుకలను చేపట్టారు. మన పండగలు మన సంస్కృతిని కాపాడుకో వాలని పలువురు సూచించారు.

## ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో గురువారం మహిళలతో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ అందరిని ఆకట్టుకుంది.



హుజురాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళలు తాము తయారు చేసిన అనేక తినుబండారాలను, ఇతర పదార్థాలను కుటుంబానికి అవసరమయ్యే వస్తువులను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో తినుబండారులతో పాటు దుస్తువులు, రాగి జావా, చేపలు, గృహోపకరమైన పనిముట్లు వస్తువులు, బియ్యము, వివిధ రకాల తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను మెప్మా పిడి వేణు, మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, మెప్మా డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి మల్లీశ్వరి, మేనేజర్ భూపాల్ రెడ్డి, డిపిఓ అశ్విని గాంధీ, సిఐఆర్పీ రమాదేవి, స్వరూప, స్రవంతి, నాజియా, పలువురు ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు, వివో లు హాజరై వాటిని కొనుగోలు చేశారు. మహిళలు తయారు చేసిన సర్వపిండి, మొక్కజొన్న, గారెలు, జొన్న రొట్టె, మిర్చీలు బాగుండడంతో వాటిని తినడానికి ముందుకు వచ్చారు. మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ లాంటి ప్రదర్శనలు ఉపయోగకారిగా ఉంటాయని పిడి వేణు మాధవ్ రెడ్డి, కమీషనర్ సమ్మయ్యలు అన్నారు.

## రోగులకు ఇబ్బంది కలగరాదు

**- కాంగ్రెస్ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేదుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి తో కలిసి తిరిగి రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంతే కాకుండా రోగులను సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో లభిస్తున్న సౌకర్యాలను అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, దాంట్లో భాగంగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని అన్నారు. నిన్నటి దాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందని, రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**సూర్య, గంగాధర**

రాష్ట్రంలోని తాజా మాజీ సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే



విడుదల చేసి గ్రామపంచాయతీలలో నిధులు జమచేయాలని కోరుతూ మరియు కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గంలో ఈనెల 24 న,,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పర్యటిస్తున్న సందర్భంగా ఆమెను కలిసి తమ బాధలు చెప్పుకునే అవకాశాన్ని స్థానిక ఎమ్మెల్యే పోలీసులు కల్పించాలని సర్పంచుల జేఏసి.కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జోగు సాగర్.డిమాండ్ చేశారు. గంగాధర మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అభివృద్ధి పనులకు చేసిన అప్పులు తీర్చలేక తీవ్రమైన మనోవేదనకు గురై సర్పంచులు చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇస్తూ సర్పంచులకు ఇవ్వాల్సిన బిల్లులు ఇచ్చి వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారని, ఇప్పటికీ ఏడాదిన్నర గడిచినప్పటికీ బిల్లులు ఇవ్వకుండా సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.తమ బాధలు చెప్పుకోవడానికి జిల్లాలో పర్యటిస్తున్న మీనాక్షి నటరాజన్ గారికి వినతి పత్రాన్ని అందజేసి శాంతియుతంగా తమ బాధలు చెప్పుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఆమెను కలిసే అవకాశం ఇవ్వకుండా ముందస్తు అరెస్టులు చేయిస్తే మాత్రము తమ పోరాటాన్ని ఉధృతం చేసి పర్యటిస్తున్న నాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసి రాష్ట్ర నాయకులు మెచినేని నవీన్ రావు.వేముల దామోదర్, శ్రీమల్ల మెగరాజ్.ఎండి నజీర్ హుస్సేన్.జిల్లా నాయకులు మడ్డపెల్లి గంగాధర్.రామిడి సురేందర్.సాగి మహిపాల్ రావు.పంజాల అంజన్న, వడ్లూరి ఆదిమల్లు, ముక్కెర మల్లేశం, బోల్లాడి శ్రీనివాస్ రెడ్డి, పొట్టాల కనకయ్య.తదితరులు పాల్గొన్నారు.

# అంతు చిక్కని వ్యాధితో బాధపడుతున్న విద్యార్థిని కీర్తన

**- ఆపన్న హస్తం కోసం తల్లిదండ్రుల ఎదురుచూపులు**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

అంతు చిక్కని వ్యాధితో బాధపడుతూ కోమాల్లోకి వెళ్లి గత ఆరు రోజులుగా చలనం లేకుండా ఉంటున్న విద్యార్థి కీర్తన ను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వివరాలల్లోకి వెళితే మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కాంటాల వీరన్న కుమార్తె కీర్తన కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. ఆగస్టు 15 న జండా వందనం రోజు స్పృహ కోల్పోగా ముందుగా కరీంనగర్లోని హాస్పిటల్ లో తీసుకెళ్లగా ఎవరు అడ్మిట్ చేసుకోకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో హైదరాబాద్ సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు. ఆరు రోజుల నుండి ట్రీట్మెంట్ అందిస్తున్నప్పటికీ కూడా కదలలేని పరిస్థితి చూడలేని పరిస్థితిలో కోమాలోకి వెళ్లినట్టు డాక్టర్లు తెలిపారు. రోజుకు దాదాపుగా లక్ష యాభై వేల రూపాయలు అవుతున్నాయని ఇప్పటికే రూ 10 లక్షల దాకా ఖర్చు అయ్యాయని ఇంకా డబ్బులు పెట్టేంత స్తోమత లేదని ఆర్థిక సహాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తు న్నారు. ఎంతో అల్లారి ముద్దుగా పెంచుకున్న కూతురు 16 సంవత్సరాల



నుండి పోషించు కుంటూ తన బాధ్యతలు నెరవేర్చుతూ తనకు ఎలాంటి కష్టం రాకుండా తల్లిదండ్రులు ఉన్నప్పటికీ కూడా తెలియని వ్యాధితో హాస్పిటల్లో తల్లిదండ్రుల బాధ వర్ణనా తీతంగా ఉంది. ఇలాంటి పరిస్థితి ఏ తల్లిదండ్రు లకు కూడా రావద్దని ఆ భగవంతున్ని వేడుకున్న ట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒక్కసారి ఆలోచన చేయండి మనము రోజుకు ఎన్నో ఖర్చులు పెడుతున్నాము. అవసరం ఉన్న లేకున్నా వృధా ఖర్చులు చాలావరకు పెడుతున్నాము కానీ ఒక విద్యార్థిని ఒక నిండు ప్రాణాన్ని బతికించాలని దాతల సహాయం చేస్తే తమ కూతురు బతుకుతుంది అని తల్లిదండ్రులు సహాయం చేసే వారి కోసం ఎదురుచూస్తున్నారు. కాగా ఖర్చు ఇంకా కూడా ఎక్కువగానే అవుతుందని డాక్టర్లు తెలపడంతో ఆ తల్లిదండ్రుల బాధ ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు ఇలాంటి వారికి సహాయం చేసి ఒక ప్రాణాన్ని బతికిస్తే ఆనందమే వేరుగా ఉంటుంది. వారు బతికి ఉన్నన్ని రోజులు దాతలను తలుచుకుంటూ కృతజ్ఞతలు తెలుపుతారు ఎవరికి తోచినంత సహాయం ఎవరి స్తోమతకు తగ్గట్టు వారు హాస్పటల్లో ఉన్న తల్లిదండ్రులకు చేరవేస్తే వారికి ఎంతో సహాయం చేసిన వాళ్ళం అవుతాము ఫోన్ పే చేయవలసిన వారు కంటాల వీరన్న 9963456258 ఎస్బిఐ కాల్వ శ్రీరాంపూర్ అకౌంట్ నెంబర్-62126852577, IFSC - SBIN0020388 కు పంపల్సిందిగా కోరుతున్నారు.

# ఆధార్ నమోదు, సవరణల ప్రత్యేక క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీడీవో పద్మజ**

**సూర్య, జూలపల్లి**

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు, సవరణల ప్రత్యేక క్యాంపును మండల ప్రజలు సద్విని యోగం కోవాలని ఎంపీడీవో పద్మజ పిలుపు నిచ్చారు. నేడు,రేపు రెండు రోజులు ఈ ప్రత్యేక క్యాంపు కొనసాగుతుందని తెలిపారు. ఆధార్.. ఆధార్.. ఆధార్.. ఏ ప్రభుత్వ పథకానికైనా.. ఏ రిజిస్ట్రేషన్కైనా, ప్రతి పనికి ఆధార్ కార్డ్ తప్పనిసరి అయింది. భారతదేశం లోని ప్రతి పౌరుడికి తప్పనిసరిగా ఆధార్ ఉంటుంది. దీనిని యూనిక్ ఐడెంటిటి కార్డ్ అంటారు. 12 ప్రత్యేక అంకెలతో కూడిన ఈ ఆధార్ కార్డును UIDAI జారీ చేస్తుంది. ఆధార్ కార్డును ప్రవేశపెట్టిన తరువాత దేశంలో అనేక



విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ కార్డు సహాయంతో అనేక ప్రభుత్వ పథకాల నిధులను ఎలాంటి అంతరాయం లేకుండా, నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే వేసేస్తున్నారు. పాఠశాలల్లో పిల్లలను చేర్చుకోవడం నుంచి బ్యాంకులో అకౌంట్ తెరిచే వరకు దాదాపు అన్ని చోట్లా ఆధార్ కార్డు అవసరమవుతుంది. భారత దేశ ప్రజల బయోమెట్రిక్ వివరాలన్నీ ఆధార్ కార్డులో నిక్షిప్తమయ్యాయి. 12 అంకెల ఆధార్ నెంబర్ కొడితే.. ఆ వ్యక్తికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో వస్తుంది. అయితే నమోదు సమయంలో తప్పులు దొర్లిన,చిరునామా మార్చుకోవాలన్నా, ఫోటో, బయోమెట్రిక్ సవరణ లు చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా మండల కేంద్రంలోనే ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నందున మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుచు న్నారు. మొదటిరోజు 33 ఆధార్ కార్డుల సవరణ, నమోదులు జరిగినట్లు ఆపరేటర్ సుమంత్ తెలిపారు.

## నారాయపూర్ రిజర్వాయర్కు నీటిని విడుదల చేయాలి

**- రైతులకు సాగునీరు అందించకపోతే, రైతుల పక్షాన ఉద్యమిస్తాం**
**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య, గంగాధర**

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల ద్వారా కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్కు నీటిని విడుదల చేస్తే ఎల్లంపల్లి ప్రాజెక్టు పరధిలోని 1.50లక్షల ఎకరాలకు సాగు నీరు అందియవచ్చని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ ను గురువారం స్థానిక బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలసి సందర్శించిన అనంతరం అయన మాట్లాడుతూ, లక్షలాది క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్న నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు పంప్ల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా నీటిని,ఎందుకు విడుదల చేస్తలేరో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సుంకె సూటిగా ప్రశ్నించారు.రెండు పంపులు ఆన్ చేస్తే రిజర్వాయర్ మూడు నాలుగు రోజుల్లోనే నింపుకోవచ్చు అని, తద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా, నారాయణ పూర్ రిజర్వాయర్ ఈ ప్రాజెక్టుకు కీలకంగా ఉందని, దీని ద్వారా కరీంనగర్ జిల్లా పరిధిలోని గంగాధర, చొప్పదండి, రామడుగు, జగిత్యాల జిల్లా పరిధిలోని కొడిమ్యాల, మల్యాల, మేడిపల్లి, కథలాపూర్, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ, బోయినపల్లి తదితర మండలాల పరిధిలోని వేలాది ఎకరాలకు నీళ్లు అందియ వచ్చాన్నారు. వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## చొప్పదండిలో నేటినుండి "పనులజాతర"

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా అభివృద్ధి ప్రారంభోత్సవాలు**

**సూర్య, రామడుగు**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పొలాల రహదారుల కోసం బృహత్తరమైన పథకాన్ని తీసుకువచ్చింది. కాగా చొప్పదండి నియోజకవర్గంలో నేటి నుండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.పనుల జాతర 2025 - అభివృద్ధి పనులు శుక్రవారం రామ



డుగు మండలం దేశరాజుపల్లి, ఔదారిపల్లి, గంగాధర, గర్షకూర్తి, బోయిన పల్లి మండల కేంద్రంతో పాటు స్తంభంపల్లి, కొడిమ్యాల మండలంచెప్యాల, అప్పారావుపేట,మల్యాల మండలం గొర్రెగుండం, రాంపూర్, నూకపల్లి గ్రామాలలో పొలాల వద్దకు పనుల జాతర అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి.

## మట్టి వినాయకులను పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం

**- కట్టెకోల లక్ష్మణ్ న్యాయవాది బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు**

**సూర్య, కొత్తపల్లి**

మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని బి.ఆర్.ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలి అంటే మట్టి వినాయకులతోని సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ పర్యావరణ



పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నీటితో కళకళలాడుతున్న శ్రీ రాజరాజేశ్వర జలాశయం

**- ఇన్ఫ్లో 18,380 క్యూసెక్కులు - అవుట్ ఫ్లో 3310 క్యూసెక్కులు**

**సూర్య, బోయినపల్లి**

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాలు నిండుకుండల మారి గేట్లు ఎత్తడంతో బోయినపల్లి మండలం మానువాడ వద్ద ఉన్న శ్రీ రాజరాజేశ్వర



జలాశయానికి భారీగా నీరు వచ్చి చేరుతుంది.దీంతో జలాశయంలో 16.63 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి 18,38 క్యూసెక్కుల భారీ వరద నీరు వచ్చి చేరుతుంది.పైన కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ ప్రాజెక్టు, ఎల్లంపల్లి ప్రాజెక్టు, లు నిండుకోవడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయగా ఎస్సారెస్పీ నుండి వరద కాలువ ద్వారా శ్రీ రాజరాజేశ్వరి జలాశయానికి 14000 క్యూసెక్కుల నీరు,గాయత్రి పంప్ హౌస్ నుండి 3150 క్యూసెక్కులు, మూల వాగు నుండి 1230 క్యూసెక్కుల నీరు వచ్చుచేరుతుండడంతో జలాశయం కళకళలాడుతుంది.కాగా శ్రీ రాజ రాజేశ్వరి జలాశయం నుండి 3310 క్యూసెక్కుల నీటిని వదులుతుండగా ఇందులో అన్నపూర్ణ జలాశయానికి 3200 క్యూసెక్కుల నీరు తరలిస్తుండగా, మిషన్ భగీరథ, ఇతర అవసరాలకు 110 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయం సామర్థ్యం 27.55 టీఎంసీలు కగా ప్రస్తుతం 16.63 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**సూర్య, కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ కార్యదర్శి ఆదేశాల మేరకు గురువారం రోజున హెల్ప్ కార్యక్రమంలో భాగంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థుల చేత నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. వేణు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు ముందుండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ డాక్టర్ పి.తిరుపతి, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవా కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిడిఓ బద్రి శైలజ రాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం ఉప్పర్ల కేసారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో బద్రి శైలజ



రాణి అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రంను ఎంపిడిఓ బద్రి శైలజ రాణి ప్రారంభించారు. మొబైల్ నెంబర్, అడ్రస్ అప్డేషన్ కానీ, ఇతరత్ర సేవలు అందుబాటులో ఉన్నాయని, ఓటర్ కార్డు, నివాస ధృవీకరణ పత్రాలను తీసుకుని రావాలని తెలిపారు.

# పోలీసు పహారాలో...
# మేడిపల్లి భూసేకరణ నోటీసులు గోడలకు



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ రైతులు మేడిపల్లి(రామగిరిఖిల్లా) భూసేకరణ నోటీసులు తీసుకోవడానికి నిరాకరించారు. గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పి.సుమన్ ఆదేశాలతో రామగిరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.మహేష్ పోలీసుల సహకారంతో నోటీసులు రైతుల ఇంటి గోడలకు అంటించారు.

**పివీరావు,**
**సూర్య, సెంటినరీ కాలనీ**